teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 143 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి

### ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదినిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం పార్థసారథిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నియమించగా. ఆయన పదవీకాలం ఇటీవలే ముగిసింది. మరికొన్ని రోజుల్లో ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తారన్న ప్రచార సాగింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కొత్త వారినే ఆ పదవిలో నియమించాలని భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి అయిన రాణి కుముదిని నియామకం జరిగింది. కుమిదిని 1988 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్

మిగతా 2 లో



# గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథులు

### నిమజ్జన ప్రక్రియను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో గణనాథుల నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుగుతుంది. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న లంబోదరుడి విగ్రహాలు మంగళవారం తెల్లవారుజాము నుంచే గంగ ఒడికి చేరుతున్నాయి. నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు అన్నింటినీ ఆయా ప్రభుత్వ శాఖలు పర్యవేక్షిస్తున్నాయి. అలాగే ట్యాంక్‌బండ్‌పై గణనాథుల నిమజ్జన ప్రక్రియను తాజాగా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. ఖైరతాబాద్ గణేషుడు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రికార్డు సాధించారు. ఇది వరకు ఎవరూ చేయనటువంటి అసాధారణ రీతిలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ట్యాక్‌బండ్‌పై కాలినడకన స్వయంగా నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. జీహెచ్‌ఎంసీ కార్మికులు, క్రేన్ ఆపరేటర్స్‌తో సీఎం మాట్లాడారు. మరోవైపు తరలి వచ్చిన భక్తులతో సీఎం ముచ్చటించారు. ఈ సంఘటనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఇలాంటి విధంగా ఏ ముఖ్యమంత్రి ఇలా చేయలేదని, ప్రజల మనిషి అని కొనియాడారు. కాగా, గతంతో పోలిస్తే ఈ సారి గణపతి మండపాలు పెరిగాయి. దాదాపు లక్ష విగ్రహాలు హుస్సేన్‌సాగర్‌కు తరలి వస్తాయని, గురువారం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేశారు.

## దేశ వ్యాప్తంగా బుల్డోజర్ యాక్షన్‌పై స్టే

### అక్టోబర్ 1 వరకు స్టే విధిస్తూ సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ



.. వివరాలు 2లో



# వచ్చే ఏడాది నుంచే నూతన విద్యా విధానం



### నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలుకు సర్కారు చర్యలు

### పలు రాష్ట్రాల ఎన్ఈపీపై రిపోర్ట్ కోరిన సబ్ కమిటీ

### అమలైతే ఐదో తరగతి దాకా మాతృభాషలోనే చదువులు

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్ఈపీ) అమలుకు రాష్ట్ర సర్కారు కసరత్తు ప్రారంభించింది. పాలసీలోని కొన్నింటినైనా అమలు చేయాలని భావిస్తున్నది. ఇందులో భాగంగా వచ్చే ఏడాది నుంచి ఇంటర్ విద్యావిధానం ఎత్తేయాలని దాదాపు నిర్ణయించింది.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం రాష్ట్రంలో స్కూల్, ఇంటర్మీడియెట్ఎడ్యుకేషన్ వేర్వేరుగా కొనసాగుతున్నాయి. కొత్త విధానం అమల్లోకి వస్తే బోర్డ్ఆఫ్ ఇంటర్మీడియెట్ పోయి, స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి వస్తుంది. దీనివల్ల పర్యవేక్షణ సులభం కావడంతోపాటు సర్కారుపై ఆర్థిక భారం తగ్గుతుంది. మరోవైపు దోపిడీలకు కేంద్రంగా మారిన కార్పొరేట్ ఇంటర్ కాలేజీలకు చెక్ పడే అవకాశముంది. ఈ క్రమంలోనే ఎన్ఈపీ-2020 అమలు

మిగతా 2 లో





## గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం

### రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వెళ్ళడి

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో త్వరలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్ వర్క్ అందుబాటులోకి

మిగతా 2 లో



## తెలంగాణకు రెండవ రాజధానిగా వరంగల్ అభివృద్ధి

### చారిత్రాత్మక వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి పొంగులేటి వాఖ్యలు

.. వివరాలు 2లో

### బుల్డోజర్‌పై సుప్రీంకోర్టు ఆదేశాలు

## హైడ్రాకు వర్తించవు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): బుల్డోజర్ అన్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్

మిగతా 2 లో

## పీజీఎల్‌సెట్ ఫేజ్-1 కౌన్సెలింగ్ ప్రక్రియను రీషెడ్యూల్

### ఈమేరకు పీజీఎల్‌సెట్ అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్ బాబు ప్రకటన

.. వివరాలు 2లో

## పీఈటీ పోస్టుల ప్రొవిజినల్ సెలక్షన్ లిస్టు విడుదల

### ఈ మేరకు టీజీపీఎస్‌సీ ప్రకటన

.. వివరాలు 2లో



## త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది నుంచి భూమిలేని నిరుపేదల బ్యాంకు ఖాతాల్లో ఏడాది 12 వేలు వేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఇవాళ ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రెండో విడుత దళిత బంధు మంజూరు పత్రాలను డిప్యూటీ సీఎం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను వ్యతిరేకించిన

మిగతా 2 లో

## ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా సీనియర్ నేత అతిషి

### ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా

### ప్రకటించిన ఆమ్ ఆద్మీ పార్టీ



న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా పార్టీ సీనియర్ నేత అతిషిని ఆమ్ ఆద్మీ పార్టీ మంగళవారం ప్రకటించింది. న్యూఢిల్లీలో జరిగిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో ఆమెను ఆప్ లెజిస్లేటివ్ పార్టీ నాయకురాలిగా

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డిది చిల్లర రాజకీయాలు

### బీఆర్ఎస్ నేత హరీష్ రావు సంచలన విమర్శలు

మెదక్ జిల్లా, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మాని ప్రజలకు మంచిపాలన అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు కోరారు. సీఎం రేవంత్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారో.. కీడు చేస్తున్నారోప్రజలు

మిగతా 2 లో

### గాంధీ భవన్ ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఎందుకు పెట్టలే

### ఢిల్లీ నాయకులను సంతృప్తి పరచడానికే రాష్ట్రంలో ఏర్పాటా..?

### ప్రభుత్వ చర్యను ప్రశ్నించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



.. వివరాలు 2లో

# దేశ వ్యాప్తంగా బుల్డోజర్ యాక్షన్ పై స్టే

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దేశ వ్యాప్తంగా బుల్డోజర్ యాక్షన్ పై స్టే విధించింది. వచ్చే అక్టోబర్ 1వ తేదీ వరకు బుల్డోజర్ యాక్షన్‌పై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ప్రభుత్వ ఆస్తులు ఆక్రమిస్తే చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. రైల్వే లైన్లు, ఫుట్‌పాత్‌లు, రోడ్లు, చెరువులను ఆక్రమిస్తే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, పలు రాష్ట్రాల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న వారి ఆస్తులను చట్టవిరుద్ధంగా కూల్చివేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టి స్టే విధించింది. కూల్చివేత ఒక్కసారి జరిగినా.. వందసార్లు జరిగినా అది రాజ్యాంగ ధర్మానికి విరుద్ధమని వ్యాఖ్యానించింది.

# బుల్డోజర్ పై సుప్రీంకోర్టు ఆదేశాలు హైడ్రాకు వర్తించవు

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రంలోని నేరస్థులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు.నేరస్థులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తుచేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.

# గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

తీసుకువస్తామన్నారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్ వర్క్ విస్తరించి 20 ఎంబీ ఇంటర్నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకారంతో ఫైబర్ నెట్ వర్క్ పైలట్ ప్రాజెక్టు కోసం సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో పూర్తిస్థాయిలో నెట్ వర్క్ విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామాల్లో కేబుల్ టీవీ సేవలు, కేబుల్ వర్చువల్ డెస్క్ టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్లిమిటెడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.

# తెలంగాణకు రెండవ రాజధానిగా వరంగల్ అభివృద్ధి

వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయబోతున్నామన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందన్న మంత్రి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నామంటూ ఆ త్యాగధనులందరికీ నివాళులర్పించారు. వరంగల్ నగరం వరద ముంపునకు గురికాకుండా వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాళాలను నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో నిరాధారణకు గురైన చారిత్రాత్మక కాకతీయ కాలంనాటి గుడులను పునరుద్ధరించి ధూప దీప నైవేద్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వం వరంగల్ లో నిర్మించ తలపెట్టిన కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాక్షేత్రం పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# పీజీఎల్‌సెట్ ఫేజ్-1 కౌన్సెలింగ్ ప్రక్రియను రీషెడ్యూల్

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): పీజీఎల్‌సెట్ ఫేజ్-1 కౌన్సెలింగ్ ప్రక్రియను రీషెడ్యూల్ చేశారు. ఈమేరకు పీజీఎల్‌సెట్ అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు కౌన్సెలింగ్ కొనసాగుతుందని, ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ తో పాటు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు 24వ తేదీ వరకు చాన్స్ ఇచ్చినట్లు చెప్పారు. 28వ తేదీన వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 30వ తేదీన సీట్ల అలాట్ మెంట్ చేయనున్నారు. అక్టోబర్ 1 నుంచి 5 వరకు సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో ట్యూషన్ ఫీజు రశీదు, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని సూచించారు.

# పీఈటీ పోస్టుల ప్రొవిజినల్ సెలక్షన్ లిస్టు విడుదల

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): గురుకులాల్లో పీఈటీ పోస్టుల ప్రొవిజినల్ సెలక్షన్ లిస్టును టీజీపీఎస్సీ ప్రకటించింది. మొత్తం 596 మంది లిస్టును వెబ్ సైట్‌లో పెట్టింది. అయితే, గతనెలలో లిస్టు రిలీజ్ చేయగా, రిలింక్విష్ మెంట్‌కు అవకాశం ఇచ్చారు. దీంతో 53 మంది జాబ్ లో చేరబోమని ప్రకటించారు. దీంతో రివైజ్డ్ సెలెక్షన్ లిస్టును మంగళవారం అధికారులు రిలీజ్ చేశారు. ఫైనల్ సెలెక్షన్ లిస్టుతో పాటు జీఆర్ఎల్‌ను https://www.tspsc.gov.in వెబ్ సైట్ లో అందుబాటులో పెట్టినట్టు వెల్లడించారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల నేపథ్యంలో "సీఎం" వీడియో రిలీజ్

**మా ఆలోచన, మా ఆచరణ ప్రతీది ప్రజా కోణమే**



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ప్రారంభించిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. ఇది నాలుగు కోట్ల ప్రజల పిడికిలి ఇది ఎప్పటికీ అలాగే ఉండాలి. మా ఆలోచన, మా ఆచరణ ప్రతీది ప్రజా కోణమే. అందుకే ఈ శుభ దినాన్ని ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలి, బాధ్యతగా ఉండాలి ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలి అని పేర్కొన్నారు. అమరుల ఆశయాలు, యువత ఆకాంక్షలు ఉండాలన్నారు. పదేళ్లలో విధ్వంసమైన తెలంగాణను సాంస్కృతికంగా, ఆర్థికంగా పునరుజ్జీవం చేయాల్సిన అవసరాన్ని మేము గుర్తించామన్నారు. మేము బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ఆ దిశగానే అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. కాగా, నూతన తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ఈ దినోత్సవాన్ని విలీనం, విమోచనం, విద్రోహం, సమైక్యతా దినోత్సవం లాంటి వివిధ పేర్లతో పార్టీలు, ప్రభుత్వాలు ఈ వేడుకలను పోటాపోటీగా జరుపుతున్నాయి.

# వచ్చే ఏడాది నుంచే నూతన విద్యా విధానం

**మొదటి పేజీ తరువాయి**

వల్ల కలిగే ప్రయోజనాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఎడ్యుకేషన్ కేబినెట్ సబ్ కమిటీ తాజాగా ఆదేశించింది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం అమలవుతున్న విద్యావిధానంలో పలు మార్పులు, చేర్పులతో కేంద్ర ప్రభుత్వం 2020లో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. దీనిని బీజేపీ పాలిత రాష్ట్రాలతోపాటు పలు రాష్ట్రాలు అమలుచేస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ సహా ఏడు రాష్ట్రాలు మాత్రమే ఎన్ఈపీ-2020ను అమలు చేయడం లేదు. ఈ క్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ లో ఎన్ఈపీ విధానాలు అమలు చేయాలని ఆయా రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తీసుకొస్తున్నది.





## మరోసారి ఎన్ఈపీపై చర్చలు

ఇటీవల జరిగిన ఎడ్యుకేషన్ కేబినెట్ సబ్ కమిటీలోనూ ఎన్ఈపీ అమలుపై చర్చ జరిగింది. 2020లో తీసుకొచ్చినా ఇప్పటికీ మన రాష్ట్రంలో అమలు చేయకపోవడంపై కేంద్రం గుర్రుగా ఉన్న విషయాన్ని కమిటీకి అధికారులు వివరించారు. ఈ క్రమంలో ఎన్ఈపీ అమలులో మెరిట్స్, డీ మెరిట్స్ పై నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ సెక్రెటరీని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. దీనిపై టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, ఎన్జీవోలు, మేనేజ్‌మెంట్లు ఇలా అందరితో సమావేశాలు పెట్టి, మరోసారి చర్చించాలని సూచించింది. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ నేతృత్వంలో ఎన్ఈపీ అమలుపై విస్తృతంగా చర్చించారు. అప్పట్లోనే సర్కారుకు నివేదిక కూడా అందించారు. కానీ, దానిపై గత బీఆర్ఎస్ సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## ఇంటర్ ఎత్తివేతకు మొగ్గు

ప్రస్తుతం రాష్ట్రంలో 5ం2ం3ం2 (5 వరకు ప్రైమరీ, 7 వరకు అప్పర్ ప్రైమరీ, 10 వరకు హైస్కూల్, ఆ తర్వాత ఇంటర్) విద్యావిధానం అమల్లో ఉంది. దీన్ని 5ం3ం3ం4 విధానం(5 వరకు ప్రీ ప్రైమరీ, 8 వరకు అప్పర్ ప్రైమరీ, 9 నుంచి సెకండరీ ఎడ్యుకేషన్)లో అమలు చేయాలని కేంద్రం సూచిస్తున్నది. తొలి ఐదేండ్లలో అంగన్ వాడీ, ప్రీ స్కూల్ మూడేండ్లు, ఒకటి, రెండు తరగతులు ఉంటాయి. తర్వాత మూడేండ్లు 3,4,5 క్లాసులు, ఆ తర్వాతి మూడేండ్లు 6,7,8 క్లాసులుంటాయి. చివరి నాలుగేండ్లలో సెకండరీ ఎడ్యుకేషన్ కింద 9,10,11,12 తరగతులుంటాయి. అయితే, ప్రస్తుతం మన రాష్ట్రంలో స్కూల్, ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ వేర్వేరుగా అమలవుతున్నాయి. కొత్త విధానం అమలు చేస్తే ప్రత్యేకంగా ఇంటర్ అనేది లేకుండా పోతుంది. ఏపీ, తెలంగాణ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లోనూ ఇంటర్ విద్యను సెకండరీ ఎడ్యుకేషన్ కింద పిలుస్తారు. మరోపక్క ప్రస్తుతం స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలో 600 వరకు జూనియర్ కాలేజీలు (కేజీబీవీ, మోడల్ స్కూల్) నడుస్తుండగా, ఇంటర్ కమిషనరేట్ పరిధిలో సర్కారు కాలేజీలు 420 మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్కూల్ ఎడ్యుకేషన్ లో ఇంటర్ విద్యను విలీనం చేయాలని అధికారులు సూచిస్తున్నారు. దీనివల్ల పర్యవేక్షణ సులభంకావడంతోపాటు సర్కారుపై ఆర్థిక భారం తగ్గుతుందని, కార్పొరేట్‌ఇంటర్‌కాలేజీలకు చెక్‌పడే అవకాశముందని గతంలోనే అధికారులు సర్కారుకు నివేదిక కూడా ఇచ్చారు. తాజాగా, ఎన్ఈపీపై చర్చ నేపథ్యంలో ఇంటర్ వ్యవస్థ ఎత్తివేస్తేనే బెటర్ అని విద్యావేత్తలు చెబుతున్నారు.

## మాతృభాషలోనే బోధన

తొలుత ఎన్ఈపీలోని ఎలాంటి వివాదాస్పదం కాని అంశాలను అమలు చేయాలని సర్కారుకు విద్యాశాఖ అధికారులు సూచించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒకటో తరగతిలో చేరాలంటే ఆరేండ్లు నిండి ఉండాలనే నిబంధన పెట్టింది. దేశవ్యాప్తంగా కేంద్ర విద్యాసంస్థలైన నవోదయ, కేంద్రీయ విద్యాలయాలతోపాటు సీబీఎస్ఈ సిలబస్ ఉన్న స్కూళ్లన్నింటిలోనూ ఆ నిబంధన అమలు చేస్తున్నది. కానీ, రాష్ట్రంలోని స్టేట్ సిలబస్ స్కూళ్లలో మాత్రం ఐదేండ్లు నిండితే అడ్మిషన్లు ఇస్తున్నారు. జాయ్ ఫుల్ లర్నింగ్ కోసం ఆరేండ్ల నిబంధన అమలు చేయడం ద్వారా ఇబ్బందులేమీ ఉండబోవని అధికారులు సూచిస్తున్నారు.

ఒకవేళ అమలు చేయకపోతే జాతీయస్థాయి పోటీ పరీక్షల సమయంలో ఏజ్ సమస్య వచ్చే అవకాశం ఉందని చెప్తున్నారు. దీనికితోడు ఐదో తరగతి వరకు మాతృభాష/ స్థానిక భాషలోనే విద్యాబోధన చేయాలనే అంశంపైనా సర్కారు సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ విధానం అమలు చేస్తే ఆరో తరగతి నుంచే ఎడ్యుకేషన్ విధానం అమలు చేయనున్నారు. ఇక ఇంటర్మీడియెట్ ఎత్తివేతకూ ఇప్పటికే సర్కారు గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చినట్టు ఆఫీసర్లు చెప్తున్నారు.

# త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి**

వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే. అవుతుందన్నారు. సెప్టెంబర్ 17 దినోత్సవం విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న పార్టీల నాయకులు ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని స్వాగతించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఆరు లక్షల రూపాయలు ఇతర లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అందిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, పంటల బీమా, రైతు బీమా, సబ్సిడీ విద్యుత్తు అందించడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపు సెట్లు తీసుకొస్తున్నామని వివరించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. సోలార్ విద్యుత్తు వ్యవసాయం పంపు సెట్ల వినియోగానికి పోగా మిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తుందని చెప్పారు.

# సీఎం రేవంత్‌రెడ్డిది చిల్లర రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి**

ఆలోచించాలని అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్‌రెడ్డి పని చేయాలని హితవు పలికారు. సీఎం పదవిని అడ్డం పెట్టుకొని రేవంత్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు చేశారు.

రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా రేవంత్‌రెడ్డి లాగా వ్యవహరించలేదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో హరీశ్‌రావు ఈరోజు(మంగళవారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఆర్థిక సంఘాన్ని తప్పుదోవ పట్టించేందుకు బురద జల్లుతున్నారని హరీశ్‌రావు ఆరోపణలు చేశారు. 100 రోజుల్లో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

డిసెంబర్9న రైతులకు పూర్తిగా రుణమాఫీ చేస్తామని మోసం చేశారని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ సీఎం కాగానే మొదటి నెలలోనే రూ.2 వేల పింఛన్ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. 2024 మార్చి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పులను.. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద నెట్టేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ సర్కార్ తీసుకున్న అప్పు రూ 4.26 లక్షల కోట్లు అని తానే గతంలో చెప్పానని హరీశ్‌రావు గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేమో రూ .7 లక్షల అప్పు రాష్ట్రంపై ఉందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. నేడు రాష్ట్రం దివాళా అంటూ తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారని ధ్వజమెత్తారు. 'రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీస్తే నువ్వు తీసుకున్న గోతిలో నువ్వే పడుతావు' అని



హరీశ్‌రావు హెచ్చరించారు. రాష్ట్ర భవిష్యత్ కంటే నీకు రాజకీయాలే ముఖ్యమయ్యాయా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్‌ను తిట్టడమే సీఎం రేవంత్ పరమావధిగా పెట్టుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టలల్లో విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా సీనియర్ నేత అతిషి

**మొదటి పేజీ తరువాయి**

ఎన్నుకున్నారు. సమావేశం అనంతరం నగర మంత్రి గోపాల్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు అతిశివే ముఖ్యమంత్రిగా ఉండాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు – నవంబర్‌లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆప్ కోరుకుంటోందని ఆయన అన్నారు. ఆప్‌ని అంతం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని రాయ్ ఆరోపించారు. మరోవైపు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. కేజ్రీవాల్ మంగళవారం సాయంత్రం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామాను సమర్పించారు. ఇదిలా ఉంటే, కేవలం ముఖాన్ని మార్చుకోవడం వల్ల పార్టీ స్వరూపం మారదని ఆప్‌పై బీజేపీ మండిపడింది. ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా మీడియాతో మాట్లాడుతూ ఆప్ అవినీతిలో కూరుకుపోయిందని, కేజ్రీవాల్ నాయకత్వంలో గత పదేళ్ల అవినీతికి సమాధానం చెప్పాలని అన్నారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి

**మొదటి పేజీ తరువాయి**

అధికారి. ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమెను కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. అయితే 2023 ఎన్నికలకు ముందు ఆమె పదవీ విరమణ చేశారు. గత కేసీఆర్ సర్కార్ ఆమెను అదే హోదాలో కొనసాగించింది. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఆమెకు అత్యంత కీలకమైన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ బాధ్యతను అప్పగించింది. మూడేళ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. తెలంగాణలో మరికొన్ని నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ తదితర స్థానిక ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల నిర్వహణ కొత్త కమిషనర్ కు ఛాలెంజ్ గా మారనుంది.

# గాంధీ భవన్ ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఎందుకు పెట్టలే



వనపర్తి జిల్లా, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): కేవలం ఢిల్లీ నాయకులను సంతృప్తి పరచడానికి, తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం దెబ్బ తీసేలా రాష్ట్ర సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వనపర్తి పట్టణంలోని జమ్మి చెట్టు చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. గోపాల్ పేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి పట్ల మాకు సానుభూతి ఉంది. రాజీవ్ గాంధీ మీద అంత ప్రేమ ఉంటే 30 ఏండ్లుగా గాంధీ భవన్ ఎదుట విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఇష్టం లేకనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆవిష్కరణ రాలేదన్నారు. అంబేద్కర్ సచివాలయం, అమరవీరుల స్థూపం మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికలు రావడంతో సాధ్యం కాలేదు. వచ్చే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# బీజేపీకి మరో పరీక్ష

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓడి గెలిచినంత పనే అయింది. చావు తప్పి కన్ను లొట్ట పడ్డ చందంగా చివరకు అధికారం అయితే దక్కింది. 400 సీట్ల వరకు వస్తాయని కలలు గన్న బీజేపీ నేతలకు ఓటర్లు పెద్ద ఎత్తున షాక్ ఇచ్చారు. అంతకుముందు రెండు పర్యాయాలు ఏకపక్షంగా ఫలితాలు వచ్చినా.. మొన్నటి ఎన్నికల్లో మాత్రం పరీక్ష ఎదుర్కోక తప్పలేదు. చివరకు హ్యాట్రిక్ విజయంతో మోడీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు బీజేపీ మరో పరీక్ష ఎదుర్కోబోతోంది. అది జమ్మూకశ్మీర్, హర్యాల రాష్ట్రాల ఎన్నికల రూపంలో. ఇప్పటికే లోక్‌సభలో సరైన మెజార్టీ లేక.. మిత్రపక్షాల సహకారంతో అధికారం చేపట్టిన బీజేపీకి ఈ ఎన్నికలు మరింత టాస్క్‌లా మారాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు పడుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ సత్తా చాటి బీజేపీ హవా కొనసాగించాలని ఉవ్విల్లూరుతోంది. అయితే.. కాంగ్రెస్ సైతం అదే స్థాయిలో బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. ఆ పార్టీ కూడా ఈ ఎన్నికలను చాలెంజింగ్‌గా తీసుకుంది. ఇక్కడ బీజేపీని ఓడగొట్టి మరోసారి బీజేపీని దెబ్బతీయాలని చూస్తోంది. జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటిలో మ్యాజిక్ ఫిగర్ సాధించాలంటే 46 సీట్లు గెలుపొందాలి. అయితే.. ఈ మ్యాజిక్ ఫిగర్‌ను క్రాస్ చేయడం ఇప్పుడు బీజేపీకి అంత సాధ్యపడేనా..? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఎందుకంటే ఆ పార్టీ తీసుకున్న పలు ప్రజావ్యతిరేక నిర్ణయాలు ఇప్పుడు ఆ పార్టీకి గుదిబండలా తయారయ్యాయంట. ఇప్పటికే హర్యానాలో రెండుసార్లు బీజేపీ ప్రభుత్వం కొలువు దీరింది. మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అటు జమ్మూకశ్మీర్ లోనూ తన హవాను అలాగే కొనసాగించాలని అనుకుంటోంది. అయితే.. హర్యానాలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీపై తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్కడ రైతు వ్యతిరేక చట్టాలు ఆ పార్టీ దెబ్బతీస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే.. రెజ్లర్ల ఆందోళనలు సైతం ఆ పార్టీకి నెగెటివ్ కావచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ పరిణామాలు కాస్త గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు.ఇక.. జమ్మూకశ్మీర్‌కు వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జతకట్టింది. బీజేపీ మాత్రం ఒంటరిగానే బరిలోకి దిగింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ ఏకైక ఉమ్మడి లక్ష్యంగా చేతులు కలిపిన ప్రతిపక్ష పార్టీల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) ఒకటి. జాతీయ హోదా పొందిన ఈ పార్టీ లోక్‌సభ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌తో చేతులు పూర్తిస్థాయిలో కలపలేకపోయింది. ఢిల్లీలో మాత్రమే దోస్తీ.. పంజాబ్‌లో కుస్తీ అన్నట్టుగా వ్యవహరించింది. ఇప్పుడు హర్యానా ఎన్నికల్లోనూ దోస్తీ యత్నాలు విఫలమయ్యాయి. ఫలితంగా మల్లయోధుల రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలు కుస్తీ పడుతున్నాయి. ఇప్పటి వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండి కూటమి ముఖాముఖి తలపడుతున్న పరిస్థితి నుంచి బహుముఖ పోటీకి తెర లేపినట్టయింది. అంటే బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి జాతీయ పార్టీలు మాత్రమే కాదు, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, ఆజాద్ సమాజ్ పార్టీ, హర్యానా లోక్‌హిత్ పార్టీ వంటి రాజకీయ పార్టీలు సైతం ఈ ఎన్నికల బరిలో తలపడుతున్నాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీతో ఆప్, జేజేపీ కలిసి పోటీచేయాలని భావించినప్పటికీ, ఆ ప్రయత్నం ఫలించలేదు. ఇప్పుడు విడివిడిగా పోటీ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకే నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పదేళ్లుగా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గత లోక్‌సభ ఎన్నికల నాటికే ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంది. ఈ వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, ఆప్ సహా వివిధ ప్రాంతీయ పార్టీల మధ్య చీలిపోతే అంతిమంగా కమలదళానికి ప్రయోజనం చేకూర్చినట్టే అవుతుంది.కాంగ్రెస్‌తో దోస్తీని ఆప్ కోరుకున్నప్పటికీ.. కాంగ్రెస్ వైపు నుంచే స్వాగతం లభించలేదు. ఇందుక్కారణం ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ పెద్ద దిక్కుగా ఉన్న భూపీందర్ సింగ్ హుడానే. ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తు విషయంలో ఆయన మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వచ్చారు. విపక్ష ఇండి కూటమి ఐక్యతను చాటే క్రమంలో పొత్తు కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వానికి సిఫార్సు చేసినప్పటికీ? పొత్తు ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి రాజకీయంగా ఎదిగే అవకాశం ఇవ్వడం ఆత్మహత్యాస దృశ్యంగా హుడా అభివర్ణిస్తూ వచ్చారు. అయితే పొత్తును వ్యతిరేకించడానికి కేవలం రాజకీయ కారణాలు మాత్రమే కాదు, వ్యక్తిగత కారణాలు కూడా ఉన్నాయి. దళిత ఓటుబ్యాంకును ఆకట్టుకునే క్రమంలో కాంగ్రెస్ ఎంపీ షెల్జా కుమారి ఇప్పటికే దళిత ముఖ్యమంత్రి అభ్యర్థిగా రేసులో ఉన్నారు. ఇప్పుడు ఆప్‌తో జట్టుకడితే.. హర్యానా ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలన్నది ఆ పార్టీ నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతుంది. అసలే సొంత పార్టీలోనే షెల్జా కుమారి నుంచి సీఎం సీటుకు ముప్పు ఎదురవుతుంటే, మరో తలనొప్పి వ్యవహారం ఆప్ రూపంలో ఎందుకు తెచ్చుకోవాలి అన్నదే హుడా ఆలోచనగా కనిపిస్తోంది.కాంగ్రెస్‌కు జమ్మూలో నేషనల్ కాన్ఫరెన్స్ తోడవ్వడంతో అక్కడ ఆ పార్టీకే గెలుపు అవకాశాలు చాలా వరకు కనిపిస్తున్నాయి. మరోవైపు.. ఆర్టికల్ 370 రద్దును కూడా అక్కడి ప్రజలు వ్యతిరేకించారు. దీంతో అక్కడ మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే.. ప్రస్తుతం రెండు చోట్ల కూడా బీజేపీ గడ్డు పరిస్థితులనే ఎదుర్కొంటోందనే చెప్పాలి. అయితే.. ఈ రెండు రాష్ట్రాల్లో కూడా బీజేపీకి వ్యతిరేక ఫలితాలు వస్తే.. ముందు ముందు జరగబోయే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపైనా ఆ ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**– మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**



ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు లో ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండలం బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము మండల ఉపాధ్యక్షుడు తెలుగు రాజు ఆత్మకూర్ టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు దండు రవి నాయకులు గంధం జగదీష్ బండారి జనార్ధన్ అయ్యప్ప గణేష్ చిరంజీవి అశోక్ రాజు శివకృష్ణ శివ మహేందర్ రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు



వనపర్తి నియోజకవర్గ, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ఏబీవీపీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ లోని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాల్సిన విషయం అని 1947 ఆగస్టు 15 భారతదేశం అంతా స్వతంత్రం వచ్చిన ఇంకా నిజాం పాలనలోనే ఎన్నో కిరాతకమైన దారుణాలను ఎదుర్కొన్నది దీనిని అరికట్టడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణకు నిజాం పాలన దినోత్సవం నుంచి విమోచనం సిద్ధించింది అని, నిజాం పరిపాలనలో తెలంగాణ స్త్రీలకు జరిగిన అవమానాలను ప్రజలు పడ్డ కష్టాలను గుర్తుచేస్తూ సెప్టెంబర్ 17 వివిధ పార్టీల్లో వాలవాల ప్రయోజనాల కోసం దీని యొక్క చరిత్రకు ఏవేవో పేర్లు పెడుతూ చరిత్రను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ విమోచన దినోత్సవం గా పరిగణించి తెలంగాణ విమోచన దినోత్సవంగా దీనిని అధికారకంగా నిర్వహించాలని కోరుతూ ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, టౌన్ సెక్రెటరీ జ్ఞానేశ్వర్, బంగారు బాబు, బంటీ, జ్ఞానేశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మేఘున అభయ హస్తం ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం : సుదర్శన్ రెడ్డి




వనపర్తి, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో బి. వెంకటన్న యాదవ్,సోమవారం ఉదయం గుండెపోటుతో,అకాల మరణం చెందటంతో గ్రామంలో విషాదఛాయలు, అలుముకున్నాయి. మృతుడు సోమవారం ఉదయం టీవీ చూస్తూ కుర్చీలో గుండెపోటుతో కుప్పకులాడు, గ్రామంలోని ఆర్.ఎం.పి డాక్టర్ ఏం.సురేష్ యాదవ్ సిపిఆర్ చేసి వనపర్తి హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా, మార్గమధ్యలో మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఉప సర్పంచ్ జి. సుదర్శన్ రెడ్డి.ఎమ్మెల్యే మెగా రెడ్డి అభయహస్తం ద్వారా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి ప్రగడ సంతాపం తెలిపారు.


# జిల్లాలోనే రికార్డు ధర పలికిన జగత్ పల్లి వినాయకుని లడ్డు



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్ ): గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ వినాయకుడి లడ్డు వనపర్తి జిల్లాలోనే రికార్డు ధర పలికింది. విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ వినాయకుడి లడ్డు వేలంలో భవాని యూత్ సభ్యులు,గ్రామానికి చెందిన విఘ్నేశ్వర యూత్, మరియు కృష్ణాష్టమి ఉత్సవ సభ్యులు పొటా పోటీగా వేలంలో పాల్గొనగా చివరగా భవాని యూత్ సభ్యులు ముంత మల్లేష్, చెవ్వ సురేష్,శశిధర్ రెడ్డి, ప్రకాష్, శివ, రాజు, బాలరాజు,రూ. 2 లక్షల 70 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. వనపర్తి జిల్లాలోనే ఈ ఏడాది వినాయకుని లడ్డు రికార్డు ధర ఇదేనని విఘ్నేశ్వర యూత్ సభ్యులు రాజు, వెంకటేష్, నరేష్ ,శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- గిరిజన గ్రామాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తాం
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క




కన్నాయిగూడెం, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): దట్టమైన అడవి ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గిరిజన పిల్లలను విద్యావంతులుగా చేయడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు. మంగళవారం కన్నాయిగూడెం మండలం బంగారు పల్లిలో 13 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన కంటినైనర్ ప్రభుత్వ పాఠశాలను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, వరంగల్, నల్గొండ, ఖమ్మం నియోజకవర్గం టీచర్స్ శాసన మండలి సభ్యులు నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయడానికి కేంద్ర అటవీశాఖ నిబంధనలు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయలేకపోతున్నామని, దీంతో ఎలాగైనా గిరిజన బిడ్డలకు విద్యను అందించాలని ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో మరో రెండు మూడు చోట్ల ఇలాంటి పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో విద్యా వ్యవస్థ నాశనం అయిపోయిందని, వందలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల మేరకు అన్ని సంక్షేమ పనులను అమలు చేస్తున్నామని, ఇచ్చిన హామీలను కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బాబా సాహెబ్ గీతే, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, డి ఈ ఓ పాణిని, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎం పి డి ఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





నేరేడుచర్ల, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని నేరేడుచర్ల పురపాలక సంఘం కార్యాలయం, ఎమ్మార్వో ఆఫీస్, ఎండిఓ ఆఫీస్, వ్యవసాయ మార్కెట్ ఆఫీసు నందు జాతీయ జెండా ఆవిష్కరణ ఇట్టి కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో సైదులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, రజిత, నాగేశ్వరరావు జాతీయ పతకావిష్కరణ జరిగింది మున్సిపల్ కమిషనర్ ఏ. అశోక్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సరిత కౌన్సిలర్ కొణతం చిన్న వెంకటరెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి, రణపంగా నాగయ్య, జానీ భాష, వేమూరి నాగమణి, మరియు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది మెప్మ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్తకు చేయూతనందించిన మోతిలాల్ నాయక్



పాలకవీడు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): పాలకవీడు మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గొర్రె శ్రీను అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,(మాజీ బెట్టే తండ సర్పంచ్) మోతిలాల్ నాయక్,మాజీ ఎంపిపి గోపాల్ నాయక్ తో కలిసి పరామర్శించి రూ.ఐదు వేలు ఆర్థిక సహాయం అందించారు.త్వరగా కోలుకోవాలని మనోధైర్యనీ నింపారు.అయన వెంట కాంగ్రెస్ నాయకులు,తోడేటి శ్రీను,ఆంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగరాజు,సుబ్బ గౌడ్,బుచ్చయ్య యాదవ్,సైదులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ ఇంటర్వ్యూకి హాజరు కానీ వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాలి



హన్మకొండ కేయు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్ ): కాకతీయ యూనివర్సిటీలో పి. హెచ్.డి ఇంటర్వ్యూ లు నిర్వహించాలని, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మంద నరేష్ మాట్లాడుతూ హెల్త్ ప్రాబ్లమ్స్, కుటుంబ సమస్యల కారణంగా పీహెచ్డీ ఇంటర్వ్యూలకు అటెండ్ కాలేకపోయిన విద్యార్థులకు మరలా ఇంటర్వ్యూలు నిర్వహించి మెరిట్ కేటగిరి ప్రకారంగా పిహెచ్డీ సీట్లను కేటాయించాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టిన మంద నరేష్ కి విద్యార్థి సంఘాలు మద్దత్తుగా నిలిచాయి. రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఎగ్జామినేషన్ బ్రాంచ్ కంట్రోలర్ నర్సింహా చారి సోషల్ సైన్స్ డిన్ తాళ్ల పెళ్లి మనోహర్ ప్రిన్సిపాల్ సురేష్ లాల్ ఫార్మసి డిన్ గాదె సమ్మయ్య సోషలాజీ హెచ్ ఓ డి శ్రీనివాస్ ఈసీ మెంబెర్ చిర్ర రాజ్ లు ఇంచార్జ్ వీసీ వాకాటి కరుణతో మాట్లాడి నాయ్యం చేస్తాము హామి ఇవ్వడంతో దీక్ష విరమించిన మంద నరేష్.

# రెండు బైకులు, ప్రైవేట్ బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి ముగ్గురికి గాయాలు

జగిత్యాల: జగిత్యాల–ధర్మపురి జాతీయ రహదారి పై జగిత్యాల రూరల్ మండలం పోలస స్టేజి వద్ద వరుసగా రెండు ద్విచక్రవాహనల ను ప్రైవేట్ బస్సు ఢీ కొట్టిందిజ ఘటనలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరుమృతి చెందారు.మృతుల్లో ఒకరు వృద్ధుడు, 13 సంవత్సరాల బాలిక వున్నారు.మరొక బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారికి జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.ద్విచక్ర వాహనంపై నుండి బస్సు వెళ్ళడం తో మృత దేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి.మృతులవివరాలుతెలియాల్సి ఉంది

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

- అందుల బాలికల వసతి గృహంలో కేక్ కటింగ్
- పండ్లు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఆత్మకూర్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): భారతదేశ ప్రధానమంత్రి విశ్వ గురువు నరేంద్ర దాస్ దామోదర్ మోడీ జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్లోని మలక్పేట్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు మరియు మలక్పేట్ బి కాంప్లెక్స్ లో అందుల బాలికల వసతి గృహంలో బాలికల మధ్య ఘనంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా






కేక్ కటింగ్ చేశారు అనంతరం విద్యార్థులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మరియు రవీందర్ రెడ్డి పండ్లు పలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు రజకర్ల నుంచి విముక్తి కలిగించిన స్వతంత్ర తెలంగాణగా ఆవిర్భవించిన రోజు అని విశ్వ బ్రాహ్మణులకు ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ విశ్వకర్మ పుట్టినరోజుని గుర్తు చేస్తూ ఇదే రోజు మనం భారత నవి కీర్తి ప్రతిష్టలని ప్రపంచం నలుమూలల వ్యాపింప చేసిన మహనీయుడు భారత మాత ముద్దుబిడ్డ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజుని గుర్తు చేస్తూ మహనీయుడి పుట్టినరోజుని చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి పుట్టినరోజులు ప్రధానమంత్రి మరెన్నో జరుపుకోవాలని వారు అన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

## అమరచింత మండలం బిజెపి నగర శాఖ ఆధ్వర్యంలో





అమరచింత, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో అమరచింత బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా అమరచింత బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ స్థానిక చౌరస్తాలో మహాత్ముల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు అమరచింత బిజెపి నగర శాఖ ఆధ్వర్యంలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వేడుకల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్ర మంలో బిజెపి నగర అధ్యక్షులు క్యామ భాస్కర్,బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, నరాల నారాయణ ,మేరువరాజు, మరాటి అశోక్ కుమార్, సిద్దు రాములు, రాకేష్ శెట్టి,గొల్ల శ్రీనివాస, రామకృష్ణారెడ్డి, మెరువ అనిల్, ఒగ్గు రామలింగం,పాండవ తిరుమల, నరసింహ పారుపల్లి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి.
- నియోజకవర్గ స్థాయి సమీక్షలో మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్, చైర్మన్, జిల్లా అధికారులు

హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, రాష్ట్ర అటవీ మరియు పర్యావరణ మరియు ఎండోమెంట్స్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ గారు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య గారు, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్ లు సత్య



శారదా, ప్రవీణ్య, GWMC కమిషనర్ తనాజీ వాకాడే, RDO వెంకట్ మరియు అన్నిశాఖలా జిల్లా అధికారులు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పలు అంశలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు, నాలాలకు నిధులను కేటాయించాలని కోరారు. మహానగర పురపాలకంలో పెండింగ్ లో ఉన్న బిల్లు లను తక్షణమే మంజూరు చేయాలనీ అన్నారు. మహానగరానికి అమలు కానున్న సిటీ మాస్టర్ ప్లాన్ లో అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలి. వరంగల్ నగరంపై ముఖ్యమంత్రికి ప్రత్యేక దృష్టి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

## అమరచింత సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో

అమరచింత, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో మంగళవారం రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో చిన్నా సన్న కార్ రైతులు భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం నిర్విరామ పోరాటాలు చేసి ఆ రోజుల్లోనే 10 లక్షల ఎకరాలు పంచడం జరిగింది పదివేల గ్రామాలు విముక్తి చేయడం జరిగింది అప్పుడు నిజాం రాజు కలుగులో దాచుకోవడం జరిగింది ఈ దశలో రాజరికం కూలిపోతుందన్న దశలో సంస్థానాల విలీనం పేరుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది ఇది తెలిసిన నిజాం పటేల్ తొ యధాతదా ఒప్పందం చేసుకున్నాడు తదానంతరం 1950 జనవరి 26 వరకు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ పేరు మీదనే హైదరాబాద్ రాజ్యపాలన జరిగింది 1951 చివరి వరకు కమ్యూనిస్టులు సాయుధ పోరాటాన్ని కొనసాగించారు ఆ తరువాత 1952 వరకు కమ్యూనిస్టు పార్టీపై




నిషేధం కొనసాగింది తధానంతరం నిషేధం తొలగించిన తర్వాత ఎన్నికల్లో పాల్గొనగా కమ్యూనిస్టు పార్టీకి అధిక స్థానాలు గెలుచుకోవడం జరిగింది ప్రస్తుతం ఈ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్ర ను వక్రీకరించే ప్రయత్నాలు జరిగినవి ఈ విషపూరిత మత విద్వేషాలను ఎండగట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ కార్యదర్శి ఏ భాస్కర్ పట్టణ సహాయ కార్యదర్శి %ం%శ్యాంసుందర్ సహాయ కార్యదర్శి రఘు కే లక్ష్మీనారాయణ కుమార్ కే గీతమ్మ వరలక్ష్మి జీ మల్లేష్ కొంకునం పల్లి వెంకటేష్ కృష్ణయ్య అంజి రాజన్న ఇబ్రాయిల్ జి బాలస్వామి కథలప్ప బాయ్ కాట్ తిరుపతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

## మూలమల గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో

ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ములమళ్ళ గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి ఎం భీమన్న అధ్యక్షత వహించడం జరిగింది, పార్టీ మండల సహాయ కార్యదర్శి కే మోష సిపిఐ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట అమలవీరుల ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది సిపిఐ పార్టీ నాయకులు ప్రాణాల అర్పించి 3000 గ్రామాలకు విముక్తి కలిగించి రజాకార్లను తరిమి కొట్టిన ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని గర్వంగా చెప్పుకునే అర్హత ఒక్క కమ్యూనిస్టు పార్టీకే ఉందని అన్నారు. ఈ మధ్యకాలంలో పుట్టగొడుగుల్లో పుట్టుకొచ్చిన కొన్ని పార్టీలు చరిత్ర వక్రీకరించి ప్రజలను మభ్య పెట్టేందుకు



ప్రయత్నిస్తున్నాయన్నారు కులం పేరిట మతం పేరిట ప్రజలను మత్తులో ఉంచి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గ్రామ సహాయ కార్యదర్శి గోవర్ధన్ కురుమూర్తి,ఆరేపల్లి రాయలు, ఆదాం, కిష్టన్న ,ఆనంద్, నర్సింలు, రాజు, చెన్నప్ప, రమేష్ ,రంగన్న, మహేందర్, ముష్టి కురుమూర్తి, గుంటుపల్లి రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

దేవరకద్ర, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ మహెూత్సవంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అనంతరం మహబూబ్ నగర్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలసి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ తదనంతరం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి.జానకి,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమాలలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్,మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్,




డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, నాయకులు ఎన్. పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్ ,బెక్కెరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలి మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అణిచివేత ఏ స్థాయిలో ఉన్నా శత్రువని నినదించిన పెరియార్

## రాపోలు నవీన్ కుమార్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం టేస్లా స్కూల్ నందు పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనుంజయ నాయుడు సంయుక్తంగా మాట్లాడుతూ అన్ని కులాల వారికి సమాన హక్కుల కోసం, సాంఘీక సమానత్వపు దిశగా ఉద్యమాలు నడిపి హేతుబద్ధతకు కొలమానంగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా, అణిచివేత అనేది ఏ స్థాయిలో ఉన్నా, అది నా శత్రువే అని గర్జించిన ద్రావిడ సూర్యుడు పెరియార్ ఈ రామస్వామి అని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో టెస్లా స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి సతీష్ కుమార్, తక్కెల్ల నాగార్జున, కర్రీ సతీష్ రెడ్డి, చిలకరాజు శ్రీను, కత్తి అనిల్ కుమార్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు స్టాప్ పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

- రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ నీచమైన చర్య
- ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

ఏటూరునాగారం, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం ఏటూరు నాగారం పట్టణంలోని తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు



నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బడే నాగజ్యోతి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనీ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంతో పాటు తెలంగాణలో ఎంతోమంది మేధావుల విగ్రహాలు పెట్టకుండా తెలంగాణకు ఏమి సంబంధం లేనటువంటి వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని అవమానిస్తే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అవమానించినట్టేనని మేము కచ్చితంగా అధికారంలోకి వస్తాం వచ్చిన వెంటనే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసివేసి గాంధీభవన్ కు చుట్టి పంపిస్తాం అన్నారు.



# మండలంలో ఘనంగా ప్రజా పరిపాలన పాలన దినోత్సవం

- కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ అధికారులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజు ఆవిష్కరించారు. మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత ఆవిష్కరించారు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ జెండాను ఆవిష్కరించారు ఆయా ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవ






వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆ కార్యాలయంలో ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మున్సిపల్ మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది అధికారులు నాయకులు రహమతుల్లా తులసి రాజ్ వెంకట్ నర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**– ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి**

**– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటికి వినతిపత్రం**




హన్మకొండ, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ లోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు అంతేకాకుండా హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి SMH కాలేజ్ హాస్టల్స్ కి మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు వారికి వెంటనే పక్క భవనాలు నిర్మించాలి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యశాఖ మంత్రిని నియమించాలి అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చి ఉద్యమాలు చేస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీకి గులాంగిరి కోసమే రాజీవ్ విగ్రహం

**కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి**



హన్మకొండ, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమే, ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారు. రాజీవ్ విగ్రహ ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య, రేవంత్ ప్రభుత్వం తీరుకు నిరసనగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పాలభిషేకాలు నిర్వహించారు. పూల మాలలు వేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణ ఎక్కడ ఏర్పాటు చేసిన అభ్యంతరం లేదని, మాజీ ప్రధానిగా ఆయన్ని గౌరవిస్తామని అన్నారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ ఈ చర్యలకు తున్నాడని తెలంగాణ సమాజం ఈ చర్యలను హర్షించదని అన్నారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా ప్రతిష్టించి తీరుతామని అన్నారు కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నాయిముద్దీన్, జానకిరాములు,%యియి% రవీందర్ రావు, విక్రమ్, ఖలీల్, రాజు, అఫ్జల్, పరుశురాములు, రామ్మూర్తి, రఘు, మహేష్, విజయ్, రాము, మహమూద్, ఫాతిమా చారి, శంకర్, అనిల్, దేవమ్మ, సర్దార్, సుధాకర్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, సుమన్, వీరు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



మామునూర్, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ కమాండెంట్ పి. శ్రీనివాస రావు మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటున్న వేళ దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అందుకు కారణం నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అటు పాకిస్తాన్ లో గాని ఇటు స్వాతంత్ర భారత దేశంలో గాని కలవకూడదని నిర్ణయించుకున్నాడు కానీ హైదరాబాద్ ప్రజలందరూ స్వతంత్ర భారతదేశంలో కలవాలని ఆకాంక్షించారు. భారతదేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితి ల మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయించుకుని తన రాజకీయ చతురతతో పోలీస్ చర్య జరిపి నిజాం పాలనకు చరమగీతం పలికాడు. కాకతీయులు ఏలిన గడ్డపై రజాకార్లను ఎదిరించిన వ్యక్తులుగా బత్తిని మొగిలయ్య గౌడ్, చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారు అని తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ ,కృష్ణ,అధికారులు, మినిస్ట్రీయల్ స్టాఫ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ -17 తెలంగాణ విద్రోహ దినంగా పాటిద్దాం

**■ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల ఆశయాల కోసం పోరాడుదాం**

**■ ఆపరేషన్ పోలో ఒక బూటకపు చర్య**




హన్మకొండ కేయు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): భూమి భుక్తి విముక్తి కోసం, దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఆనాడు తెలంగాణ ప్రజలు ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, ఆయన సైన్యం అయిన రజాకార్లకు వ్యతిరేకంగా నడిపిన సాయుధ రైతాంగా పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, గణేష్ లు హాజరై మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం ఆనాడు ప్రజలు నిజాం సైన్యం ఐన రజాకార్లతో పాటు భూస్వాములు, పెత్తందారులు, జగిర్ధారులకు వ్యతిరేకంగా ఉవ్వేత్తున సాగుతున్న సాయుధ పోరాటం క్రమంగా తెలంగాణ ప్రాంతమంతా వ్యాపిస్తున్న తరుణంలో ఈ పోరాటానికి కమ్యూనిస్టులు తోడై వేలది గ్రామాలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేసి, పది లక్షల భూములను ప్రజలకు పంచారన్నారు. అలాగే సాగుతున్న ఈ సాయుధ పోరాట ప్రభావం ఇతర ప్రాంతాలపై పడి కమ్యూనిస్టులు బలపడుతారనే భయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తో కుమ్మకై, ఆపరేషన్ పోలో అనే సైనిక చర్యతో పటేల్ సైన్యం తెలంగాణ ప్రాంతంపై దండేత్తి ఇక్కడి సాయుధ పోరాటాన్ని అణిచివేసి, కమ్యూనిస్టులతో పాటు అమాయకమైన వేలాది ప్రజలను అక్రమంగా జైలులో బందించారన్నారు. ఆ సైనిక చర్యలో వేలాది అమాయక ప్రజలను కమ్యూనిస్టు అనే నేపంతో కాల్చి చంపి, మహిళలపై హత్యాచారాలు, మానభంగాలు చేసి ప్రజలను హింసించచేవారని వారు మాట్లాడారు. ఆపరేషన్ పోలో సైనిక చర్య తర్వాత సెప్టెంబర్ -17 న అప్పటి భారత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతాన్ని ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా భారతదేశంలో కలిపారని, ప్రశ్నిణించిన కమ్యూనిస్టను, ప్రజలను చిత్ర హింసలు పెడుతూ అప్పటి పటేల్ సైన్యం ప్రజల పట్ల కర్కషంగా ప్రవర్తించరాని ఈ ఆపరేషన్ పోలో అనేది ఒక భూటకపు చర్య అని వారు మాట్లాడుతూ ఈ సెప్టెంబర్ -17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దీనమే అని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్, శివ, నరేందర్, మహేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్, అశోక్, సుచేందర్, రాక్షత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల పండుగ కు స్థానిక సెలవు ఇవ్వండి

**– మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ లకు వినతి అందించిన ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ మాసంలో ఉత్తరకార్తె మొదటి పాదంలో బుధవారం నాడు కొత్తల (పెద్దల) పండుగ కు ఏజెన్సీ ప్రాంతం అయిన ములుగు జిల్లాకు స్థానిక సెలవు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్కి మరియు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి – ఆచార – సాంప్రదాయాలు ప్రకృతి కి అనుబంధముగా జరుపుకునే కొత్తల ( పెద్దల ) పండుగ అని సెప్టెంబర్ మాసంలో ఉత్తర కార్తె మొదటి పాదం బుధ, గురు ( బేస్త ) వారములలో ఆదివాసీ ఆచార – సంప్రదాయాలతో పండుగను నిర్వహిస్తారని బుధవారం ఉదయం ఇంటిల్లిపాధి నిద్రలేచి ఇల్లు, వాకిలీ శుద్ధి చేసుకొని, తలంటి స్నానాలు చేసుకొని సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఇంటి వేల్పులకు, కొత్త ధాన్యాలు, సారా, కోడిపిల్ల, బలి ఇచ్చి ఇంటిల్లిపాది సల్లంగా ఉండాలని మొక్కి ఇంటిలో పెతర్లుకు ( పెద్దలు ) కొత్త దాన్యాలు, పాలు, చెక్కర తో పాయిసం చేసుకొంటారని ఇంటిలో పెద్దలు చనిపోయిన సందర్భంలో గాని, నూతన వధూ వరులను కానీ తమ వంశీకులుగా పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే విధంగా తల్లి కోడిని ఇంటి ఈశాన్యం గదిలో నిసాని మొగరానికి మొక్కుకొని ఆచార – సాంప్రదాయాలతో ఇంటిలో ఎన్ని గుంబాలు ఉంటాయో అన్ని గుంబాల వద్ద "ఇప్ప సారా " ను ఇప్పాకు డొప్ప లో పోసి ఒక డొప్పలో పాయిసం ఉంచుతారని సారాయిని ఆరబోసి కోడిని గుంబాలకు అటు ఇటు కొడుతూ వద్దే సెలవు అడుగుతూ కోడిని కొట్టి చంపి కోడిని ముక్కలు చేసి విడివిడిగా పడి అన్నం వండి వద్దె అనుమతి ( సెలవు ) తో వంశ సభ్యులందరికి వడ్డించి శానార్తి ( సెలవు ) అనే పదం తో సెలవు అడిగి అందరు భోజనం చేస్తారని ఈ బుధ, గురువారం లలో జరిగే ఈ కొత్తల (పెద్దల) పండుగ ప్రతి ఆదివాసి జరుపుకుంటారని కావున ములుగు జిల్లాలో స్థానిక సెలవుని ప్రకటించి ఆదివాసి లు కొత్తల (పెద్దల) పండుగ ను పెద్ద ఎత్తున జరుపుకునే లాగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లెం అప్పయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17 విమోచన కాదు, ముమ్మాటికి విద్రోహమే

**– పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి**




హన్మకొండ కేయు, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న విగ్రహ దినంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17ను కొందరు విలీనం విమోచన పేర్లతో పిలుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని నిజంగా ఆ రోజు తెలంగాణలో జరిగింది విద్రోహమే అని అన్నారు నిజాం రాజరికనికి జాగిర్దారులకి వ్యతిరేకంగా ప్రజలు కమ్యూనిస్టులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి నిజాం సైన్యాన్ని జమీందారులను జాగిదారులను తరిమి కొట్టి 3 వేల గ్రామాలను స్వతంత్ర గ్రామాలుగా ప్రకటించి కమ్యూనిస్టులతో కలిసి 10 లక్షల ఎకరాల్లో ఎర్రజెండాలు పాతి ప్రజలు కమ్యూనిస్టులు విరోచిత పోరాటంచూసి ఇంకా తట్టుకోలేక నెహ్రూ, పటేల్ దగ్గర నిజాం మోకరిల్లి వాళ్లతో ఒప్పందం కుదుర్చుకొని తెలంగాణలో యూనియన్ సైన్యం రజాకార్ల సైన్యంతో కలిసి గ్రామాల మీద పడి నాలుగు వేల మందిని కాల్చి చంపి మహిళను వివస్త్రాలను చేసి అత్యాచారం చేసి ప్రజల చేతిలో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు అప్పజెప్పిన రోజును విద్రోహ దినంగా చూడాలన్నారు ఇవాళ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కూడా బడా కార్పొరేట్లకు అప్పచెప్పుతూ దేశ సంపద మొత్తం కూడా దోచిపెడుతున్న స్థితి ఉందన్నారు ఇవాళ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు యూనివర్సిటీలకు వీ సీ లను నియమించకుండా యూనివర్సిటీలలో నిర్వీర్యం చేసే దిశగా ప్రయాణం చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడమంటే ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేయడమే అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాచకొండ రంజిత్ మర్రి మహేష్ అర్జున్ జీవన్ రాజ్ కుమార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత గ్రామాలలో సానిటేషన్, వైద్య శిబిరాలు



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు బాధితుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి, వాటి ఆధారంగా జిల్లాలోని 1790, కుటుంబాలకు 2 కోట్ల, 18 లక్షల, 65 వేల, రూపాయల నష్టపరిహారం కింద నేరుగా బాధిత కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో (డిబిటీ) ఆన్లైన్ విధానం ద్వారా జమ చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరద బాధిత గ్రామాలలో ప్రతిరోజు సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు, తడిసిన సర్టిఫికెట్స్ తదితర పత్రాల స్థానంలో కొత్తవి జారీ చేయుటకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రభుత్వ సహాయంతో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలు, ఆర్గనైజేషన్స్, ఎన్జీవోస్, వివిధ సంఘాలు వరద బాధితుల కోసం నిత్యవసర వస్తువులు, ఫుడ్, దుప్పట్లు, తదితర సహాయాలు అందిస్తున్నాయన్నారు. ప్రతినిత్యం ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ గ్రామాలలో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు, వరద ప్రభావిత గ్రామాలలో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందించడం, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, చేస్తూ బాధిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# పురుగు మందుల షాపు తనిఖీ నమూనాల సేకరణ






**మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్**

వెంకటాపురం, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని షిర్డీ సాయి, అయ్యప్ప ట్రేడర్స్ పెస్టిసైడ్ షాప్ ను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగముగా నాణ్యత ప్రమణాల నిర్దరన కొరకు మూడు పురుగు మందుల నమూనా సేకరించి పరీక్ష కేంద్రానికి పంపించారుఅంతే కాకుండా పురుగు మందుల స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు బుక్ లను ను ధృవీకరించారు. మరియు రైతులు పురుగు మందుల బిల్లు తప్పక అడిగి తెలుసుకొని దాచుకోవాలని తెలిపారు.

# మీరేందుకు భయపడుతున్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తే నేనే పాల్గొంటా..

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్: పరేడ్ గ్రౌండ్ విమోచనోత్సవాలకు సీఎం రావాలి. నిజాం పాలన నుండి విముక్తి కల్పించిన పటేల్ మాకు ముమ్మాటికీ హీరోనే మేం ఆయన వారసులమే నని ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. .కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా.. ఢిల్లీ సీఎం పదవిచ్చేందుకు రాజీనామా చేశారేమో నని బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఎందుకు ఉత్సవాలు నిర్వహించడం లేదు? పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నరు. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నరు. అందుకే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదు. కాంగ్రెస్ కు చేతనైతే తెలంగాణ విమోచన దినోత్సవం, పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరవుతా. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహిస్తున్న, తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. ఏమన్నారంటే.

విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవ లేకుండా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతున్నా. హుస్సేన్ సాగర్ లో గణేశ్ నిమజ్జనంపై రాష్ట్ర ప్రభుత్వం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో చర్చించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా. హిందువుల పండుగలపై వివక్ష చూపుతున్నారనే భావన హిందువుల్లో నెలకొంది. ఆ భావనను తొలగించేలా ప్రభుత్వం వ్యవహరించాలి. భగవన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అందులో భాగంగానే కరీంనగర్ లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని వారు నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరుతున్నానని అన్నారు.

# హైదరాబాద్ లో దారుణం...

హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓ నర్సింగ్ విద్యార్థిని హోటల్ రూంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23).. హైదరాబాద్‌లో గణేష్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యనగర్‌లోని ఓ హోటల్‌లో దిగారు. ఆదివారం రాత్రి భోజనం అనంతరం స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని వారి వెంట వెళ్లకుండా విద్యార్థిని హోటల్ గదిలోనే ఉండిపోయింది.

సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు వచ్చి గది తలుపులు కొట్టగా తీయలేదు.హోటల్ సిబ్బందికి తెలియజేయగా వారు మాస్టర్ కీ సాయంతో తలుపులు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరి వేసుకుని కనిపించడంతో అంతా షాక్‌కు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గదిలో రక్తపు మరకలను పోలీసులు గుర్తించారు. గది మొత్తం చిందర వందరగా ఉండడంతో గొడవ జరిగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గదిలో పెద్ద ఎత్తున బీరు బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు. గదిలో మొత్తం ముగ్గురు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తుండగా.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఓ వ్యక్తి అనుమానంతో భార్యను హతమార్చిన ఘటన హైదరాబాద్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్యాస్ డెలివరీ బాయ్‌గా పని చేసే నర్సింహులు అనే వ్యక్తికి 13 ఏళ్ల క్రితం ఇందిరతో వివాహం జరిగింది. తన భార్యపై అనుమానంతో నగరంలోనే ఆమెను హత్య చేసిన నిందితుడు మృతదేహాన్ని స్వస్థలం ఆందోల్‌కు తీసుకొచ్చాడు. తన భార్య గుండెపోటుతో చనిపోయిందంటూ కుటుంబ సభ్యులకు తెలిపాడు. వారికి అనుమానం వచ్చి గట్టిగా నిలదీయడంతో హత్య చేసినట్లు ఒప్పుకొన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించారు. తాను లేనప్పుడు ఓ పోలీస్ అధికారి తరచూ ఇంటికి వచ్చే వాడని పోలీసులకు తెలిపాడు. తన భార్య గంటల తరబడి అతనితో ఫోన్‌లో మాట్లాడేదని.. వివాహేతర సంబంధం ఉండడం వల్లే ఆమెను హత్య చేసినట్లు చెప్పాడు. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వయోవృద్ధుల కేసులపై తీర్పులు

జగిత్యాల: వయోవృద్ధులను కొడుకులు,కోడళ్ల వేధింపులు, నిరాదరణకు గురిచేస్తున్న కేసుల్లో జిల్లాలో కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి.మధుసూదన్ వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద ఇచ్చిన తీర్పులను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.జగిత్యాల డివిజన్ పరిధి లోని వెల్కటూర్ మండలం పాశిగామ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు అత్తె మల్లయ్య, రాజవ్వలను నిరాదరిస్తున్న కుమారుడు వెంకటయ్య ప్రతి నెలా రూ.6 వేలు ఇస్తూ పోషణ,వైద్య ఖర్చులు సంరక్షణ చూసుకోవాలని, తల్లిదండ్రుల నుంచి గిఫ్ట్ డీడ్ చేసుకున్న 4 ఎకరాల భూమి నుంచి ఒక ఎకరం తండ్రి పేరిట తిరిగి పట్టా చేయించాలని ఆర్డీవో తీర్పునిచ్చారు.జగిత్యాల డివిజన్ రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చెందిన దడిగొప్పుల రాములు,నర్సవ్వ అనే వృద్ధ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న తిరుపతి ప్రతి నెలా రూ.6 వేలు తల్లిదండ్రుల జీవితాంతం వరకు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తూ పోషణ సంరక్షణ బాధ్యతలు చూసుకోవాలని, ఆదేశాలు అతిక్రమిస్తే జైలు శిక్షకు గురవుతారని ఈ కేసుల్లో ఆర్డీవో విచారణ జరిపి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ఛాప్టర్ -2 సెక్షన్ 9(1)(2) ప్రకారం తీర్పుల నిచ్చారు. కాగా సోమవారం జగిత్యాల పట్టణానికి చెందిన వేముల లీలావతి తన ఇద్దరు కుమారులు ,కోడళ్లు వేధింపులకు గురిచేస్తు నిరాదరిస్తున్నారని,వారి నుంచి ప్రతి నెల పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ద్వారా ఫిర్యాదు చేసింది. ఈమేరకు సంబంధించిన వారికి ఆర్డీవో నోటీసులు జారీచేశారు. ఈ కేసుల విచారణలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్,తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ అధికారులు పి.సి.హన్మంత రెడ్డి ,వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం,జగిత్యాల డివిజన్ ట్రిబ్యునల్ సెక్షన్ సహాయకులు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య, జగిత్యాల డివిజన్ పరిధిలోని వివిధ మండలాల వృద్ధులైన నిరాదరణ కేసులకు సంబంధించిన తల్లిదండ్రులు ,కొడుకులు,కోడళ్ళు,కూతుర్లు పాల్గొన్నారు.

# రేవంత్ ట్రాప్ లో గులాబీ దళం

హైదరాబాద్: ప్రజా సమస్యల నంచి దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి తరచూ ఓ అంశాన్ని హైలెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. నిజంగా రేవంత్ రెడ్డి అలాంటి ప్లాన్లు చేస్తున్నట్లుగా బీఆర్ఎస్‌కు స్పష్టమైన అవగాహన ఉంటే.. ఏం చేయాలి ?. ఆ ట్రాప్‌లో పడకుండా ప్రజా సమస్యలనే హైలెట్ చేయాలి. కానీ బీఆర్ఎస్ పార్టీ కంట్రోల్ చేసుకోలేకపోతోంది. ఆ ట్రాప్‌లో పడి వెళ్లిపోతోంది. మళ్లీ రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దానికి సాక్ష్యం.. కౌశిక్ రెడ్డి - అరికెపూడి గాంధీ వ్యవహారమే. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా విపక్ష నేతను నియమించడం సంప్రదాయం. ఆ ప్రకారం బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు కు ఇవ్వాలని దరఖాస్తు వెళ్లింది. అయితే స్పీకర్ మాత్రం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇచ్చారు. ఆయన పార్టీ మారిపోయారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మారలేదని ఆయన అంటున్నారు. నిజానికి సాంకేతికంగా ఆయన పార్టీ మారకపోయినా బీఆర్ఎస్‌కు దూరమయ్యారు. కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. అనధికారికంగా అయినా తమ పార్టీకి అనుబంధం ఉన్న ఎమ్మెల్యేకే పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చింది కాంగ్రెస్. అధికారికంగా మాత్రం ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే. అక్కడ నిబంధనల ఉల్లంఘన జరగలేదు. కానీ దీన్ని హ్యాండిల్ చేయడంలో బీఆర్ఎస్ చూపించిన దూకుడుతో రేవంత్ రాజకీయం చేశారు. అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ లోనే ఉన్నానని చెప్పడంపై కౌశిక్ రెడ్డి ఆవేశంగా స్పందించారు. దూకుడైన.. వివాదాస్పద రాజకీయాలు చేస్తున్న కౌశిక్ రెడ్డి మాట కంటే ముందు ఇతర నేతల ఇళ్లపైకి వెళ్తానని బయలుదేరుతున్నారు. కౌశిక్ రెడ్డి దూకుడును కాంగ్రెస్ పక్కాగా ఉపయోగించుకుంది. ఆయనను మరితంగా రెచ్చగొట్టింది. ఇలాంటి సమయంలోనూ సంయమనం పాటించాల్సిన బీఆర్ఎస్ నేతలు.. మరింత దూకుడుగా వెళ్లి కాంగ్రెస్ పని సులభం చేశారు. ఈ పరిణామాలతో సెటిలర్లకు బీఆర్ఎస్ వ్యతిరేకం అయినట్లయింది. అలాగే శాంతిభద్రతల సమస్యను తీసుకు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించడం ద్వారా రేవంత్ రెడ్డి మరో కోణాన్ని ప్రజల ముందు ఉంచారు. ఇవన్నీ ఆలోచిస్తే.. చాలా డ్యామేజ్ జరుగుతుదంని తెలిసి..బీఆర్ఎస్ పూర్తిగా సైలెంట్ అయిపోయింది.

గాంధీ కన్నా రేవంత్ నే టార్గెట్ చేస్తూ తర్వాత విమర్శలు చేశారు. కానీ అప్పటికే జరాగల్సిన నష్టం జరిగిపోయిందన్న వాదన ఉంది. రేవంత్ రెడ్డి పాలన చేపట్టిన మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీని ఫిక్స్ చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికలు కావొచ్చు.. హైడ్రా విషయంలో కావొచ్చు.. రుణమాఫీ విషయంలో కావొచ్చు.. బీఆర్ఎస్ ఆవేశపడేలా చేసి.. తన రాజకీయం తాను చేస్తున్నారు. వీటన్నింటిపై బీఆర్ఎస్‌కు అవగాహన ఉంది. రేవంత్ అలా చేస్తున్నారని అంటున్నారు కానీ.. తమను తాము కంట్రోల్ చేసుకోలేక ట్రాప్ లో పడిపోతున్నారు. అందుకే బీఆర్ఎస్ కు ప్రతీ సారి ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. గ్రేటర్ ఎన్నికలు మరో ఏడాదిలో జరగనున్నాయి. ఈ ఘటనలు ఖచ్చితంగా బీఆర్ఎస్ కు మైనస్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. రేవంత్ కోరుకున్నది కూడా అదే. బీఆర్ఎస్ చేసింది కూడా అదే.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు, ఎమ్మెల్యే

హన్మకొండ, సెప్టెంబర్ 17 (తీన్మార్ న్యూస్): కాకతీయ మెడికల్ కళాశాలలో డి.యం.ఇ నిధులతో రూ.345.00 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు మరియు గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ రూ.50లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ శ్రీమతి కడియం కావ్య, GWMC మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ లు ప్రావీణ్య, సత్య శారదా, GWMC కమీషనర్ తానజీ వకాడే ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు.



# పోకిరీల పని పడుతున్న షీ టీమ్స్

హైదరాబాద్: హైదరాబాద్ వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గత పది రోజుల నుంచి పూజలు అందుకుంటున్న గణేషుడిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. నిమజ్జనానికి టైం దగ్గర పడటంతోపాటు సెలవులు రావడంతో విగ్రహాల మండపాలన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ వినాయకుడి వద్ద జనం బారులు తీరారు. మెట్రో స్టేషన్ దగ్గర నుంచి ఏ దారి చూసిన జనంతో కిక్కిరిసిపోయి ఉంది. 70 అడుగుల గణేషుడిని చూడాలన్న ఆశతో సుదూర ప్రాంతాల నుంచి జనం ఇక్కడకు వస్తున్నారు. శనివారం, ఆదివారం, సోమవారం, మంగళవారం ఇలా నాలుగు రోజులు రావడంతో ఖైరతాబాద్‌లో ఇసకేస్తే రాలనంతగా జనం వచ్చారు. నాలుగు దిక్కులు ఎటు చూసినా జనమే కనిపిస్తున్నారు. ఖైరతాబాద్ మీదుగా వెళ్లే వాహనాలేవీ ఖాళీగా ఉండటం లేదు. ఖైరతాబాద్ నుంచి ట్యాంకుబండ్ వరకు మొత్తం నిండిపోయి ఉంది. ఖైరతాబాద్ వినాయకుడిని చూసిన భక్తులు అటుగా ట్యాంకుబండ్‌కు వెళ్లి వినాయక నిమజ్జనం చూసి వస్తున్నారు. భక్తులు వినాయకుడిని చూసిన ఆనందంలో ఉంటున్న వేళ కొందరు పోకిరీలు చెత్త పనులతో శునకానందం పొందుతున్నారు. అమ్మాయిలపై చేయి వేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి వారి ఆగడాలను హైదరాబాద్ పోలీసులు చెక్ పెట్టారు. వారం రోజులుగా కాపు కాసిన పోలీసులకు భారీగా పోకిరులూ చిక్కారు. వారం రోజుల్లో సుమారు మూడు వందల మంది వరకు అసభ్యంగా ప్రవర్తిస్తూ దొరికారు. ఖైరతాబాద్‌తోపాటు ఫేమస్ గణేష్ విగ్రహాలు ఉండే అన్ని ప్రాంతాల్లో షీ టీమ్స్ వర్క్ చేస్తున్నాయి. గణేష్ మండపాలతోపాటు బస్‌లు, పబ్లిక్‌ప్లేసెస్, మెట్రో స్టేషన్‌లలో టీమ్స్ తిరుగుతున్నాయి. ఎవరిపైన అయినా అనుమానం ఉన్నా... ఎవరైనా తప్పుడు పనులు చేస్తున్నా ఈ టీమ్స్ పట్టుకుంటున్నాయి. వీడియో ఎవిడెన్స్‌తో పట్టుకుంటున్నాయి. తప్పుడు పనులు చేస్తూ దొరికిన వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తున్నారు. షీటీమ్స్ పట్టుకోవడమే కాకుండా ప్రజలు కూడా ఫిర్యాదు చేసిన వారిపై కూడా చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఉత్సవాల టైంలోనే కాకుండా ర్యాండమ్‌గా చాలా ప్రాంతాల్లో షీటీమ్స్ పని చేస్తుంటాయని అంటున్నారు. ఇలాంటి పోకిరీగాళ్లను రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకొని కోర్టు ముందు ఉంచుతున్నామని చెబుతున్నారు. ఇంత అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఇంకా చాలా మంది ఇలాంటి వాటిపై ఫిర్యాదు చేయడానికి భయపడుతున్నారని అంటున్నారు పోలీసులు. ఎక్కడైనా ఇలాంటి వ్యక్తులు ఉంటే కచ్చితంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచిస్తున్నారు. అలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే యాక్షన్ తీసుకుంటున్నామని ఫిర్యాదు చేసిన వారి వివరాలు కూడా బయటకు చెప్పడం లేదని అంటున్నారు. ఇప్పుడిప్పుడే కొందరు భయం వీడి ఫిర్యాదుల చేస్తున్నారని అలాంటి ప్రాంతాల్లో నిత్యం పెట్రోలింగ్ జరుగుతున్నట్టు వివరించారు. అక్కడ ప్రజలకు రక్షణ కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటున్నామని అంటున్నారు. మఫ్టీలో పోలీసులు ఆ ప్రాంతాల్లో గస్తీ కాస్తూ పోకిరీల ఆట కట్టిస్తున్నారని అన్నారు.

### నిమజ్జన ఏర్పాట్లు సహా భద్రత

మరో ఐదు పెద్ద చెరువులు సహా 73 కొలనుల్లో నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధం చేశారు.ఉఊఓఅ పరిధిలోని 6 జోన్లలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరుగనుంది. సరూర్‌నగర్ చెరువు, జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువు, బహదూర్‌పురా మీరాలం చెరువు కాప్రా ఊర చెరువుల దగ్గర నిమజ్జన ఏర్పాట్లు సహా భద్రతను కట్టుదిట్టం చేశారు.హుస్సేన్‌సాగర్ , ఐదు పెద్ద చెరువులు సహా 73 కొలనుల్లో నిమజ్జన ఏర్పాట్లు పూర్తయ్యాయి. 140 పెద్ద క్రేన్లు, 295 మొబైల్ క్రేన్స్, 102 మినీ టిప్పర్స్, 125 జేసీబీలను సిద్ధంచేశారు. అలాగే 308 మొబైల్ టాయిలెట్స్, 52వేల 270 తాత్కాలిక స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు. 160 గణేష్ టీమ్స్ అల్రెడీ యాక్షన్‌లోకి దిగాయి.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు కోసం 20వేల మంది పోలీసుల్ని రంగంలోకి దింపుతున్నారు. హైదరాబాద్‌లో లక్షకు పైగా గణేష్ మండపాలు ఉన్నాయి. ఉత్సవాల చివరి రోజున 30వేలకు పైగా భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.గణేష్ శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ పై ఆంక్షలు విధించారు. నగరవ్యాప్తంగా ప్రత్యేకంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు. మద్యం అమ్మకాలు, డీజే సౌండ్లపై పోలీసుల నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయి. నగర వ్యాప్తంగా నిఘా పెంచారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. గల్లీ గల్లీలో భక్త నీరాజనాలు అందుకున్న గణపయ్య.. ఇక గంగమ్మ ఒడికి చేరే వేళాయింది. జంట నగరాల్లో ఎక్కడచూసినా సందడే కన్పిస్తోంది.

# కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లు కలిసి తెలంగాణ కు విముక్తి కల్పించారు

**- సెప్టెంబర్ 17 న తెలంగాణ కు విముక్తి కలిగిన రోజు**

**- సర్దార్ పటేల్ తో బీజేపీ కి ఏం సంబంధం..**

**- పటేల్ నిక్కార్స్ అయిన కాంగ్రెస్ బిడ్డ**

**- కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో కోవర్టుగా పని చేశారు**

**- బిఆర్ఎస్ లో పార్టీ అధ్యక్ష పదవిని వేరొకరికి ఇచ్చే దైర్యం ఉందా..**

**- తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల శ్యాముల్**

హైదరాబాద్ సెప్టెంబర్ 17: ;సెప్టెంబర్ 17 న తెలంగాణ కు విముక్తి కలిగిన రోజని మందుల తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యేశ్యాముల్ అన్నారు. సోమవారం గాంధీ భవన్ లో పార్టీ అధికార ప్రతినిధి భవాని రెడ్డి, సంగిశెట్టి జగదీష్, జగదీష్ నేతలతో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తో జరిగింది.కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లు కలిసి తెలంగాణకు విముక్తి కల్పించారన్నారు. సర్దార్ పటేల్ తో బీజేపీ కి ఏం సంబంధం.కాంగ్రెస్ మనిషిని.. బీజేపీ మా వారసుడు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సర్దార్ పటేల్ నిక్కార్స్ అయిన కాంగ్రెస్ బిడ్డ.తెలంగాణ ఉద్యమంలో బీజేపీ లేదు. తెలంగాణ లో బీజేపీ పాచికలు పారవు.మొన్నటి ఎన్నికల్లో బియార్ఎస్ వల్ల నాలుగు సీట్లు వచ్చాయి.బీజేపీ పాలన లో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఏమైన లబ్ది కలిగిందా..కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో కోవర్టుగా పని చేశారు.కౌశిక్ లాంటి వ్యక్తి ని వెనకేసుకొస్తే.. హరీష్ రావు, కేటీఆర్ పరువు పోతుంది.డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హర్హత లేదు.రుణమాఫీ ఏక కాలంలో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుంది.కౌశిక్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి కి పీసీసీ ఇచ్చే మొగోడివా..? రాష్ట్రం లో బిఆర్ఎస్ పని అయిపోంది. బిఆర్ఎస్ లో పార్టీ అధ్యక్ష పదవిని ఇచ్చే దైర్యం ఉందా..కాంగ్రెస్ పార్టీలో పీసీసీ చీఫ్ గా మహేష్ గౌడ్ కు ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంత్రి వర్గ ఉప సంఘం వేయడం శుభ పరిణామం.త్వరలో వర్గీకరణ అమలు జరుగుతు న్దన్నారు.

# కవలల గ్రామం....

అదిలాబాద్: అడవుల జిల్లా ఆదిలాబాద్.. ఎన్నో ప్రకృతి రమణీయత లకు పుట్టినిల్లు.. వింతలు విశేషాలు ఘనం.. వెలికి తీయలేని సిరి సంపదలకు నిలయం. అంతేనా అంతకు మించిన చరిత్రను తనలో దాచుకుని దక్షిణ కాశ్మీరంగా పరిడవిల్లుతున్న ప్రకృతి నిలయం. ఇక్కడ అడుగు పెడితే ఇంత ప్రశాంతతనే.. ఇన్ని వింతలా ఇన్నిన్ని విశేషాల అని నోరెళ్ల పెట్టడం పక్కా..! అలాంటి మరో విశేషమైన గ్రామమే వడ్డాడి. కేరాఫ్ కవలల గ్రామం. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో ఉంది ఈ గ్రామం. ఇక్కడ అడుగు పెడితే హాయ్ బ్రదర్స్ అంటూ కవలలు స్వాగతం పలుకుతారు. ముద్దు ముద్దుగా కనిపించి చిన్నారులు.. కనులను మాయచేసే కవలలు మన ముందు కనిపిస్తారు. రెండై తిరిగే ఒకే ఓ రూపం వీళ్లేనంట అనేలా మాయ చేస్తారు ఈ విలేజ్ ట్విన్స్. కవలలు.. కన్నవారికి సిరిసంపదలు.. మురిపాల ముద్దు బిడ్డలు. చూసేవారికి ఆశ్చర్యం కలిగిస్తూ.. ఇంట్లో ఉన్నా.. బడికెళ్లినా.. బజారుకెళ్లినా.. బంధువులతో కలుసున్నా ప్రత్యేకతను చాటుకుంటారు వీళ్లంతా. ఇక ఇద్దరూ ఒకే డ్రెస్ వేసుకుంటే ఒక్కోసారి ఇంట్లో వాళ్లే గుర్తుపట్టలేరంటే నమ్మక తప్పదు. ఇక వీరి పేర్లు కూడా అంతే రమ్యంగా ఉంటాయి కూడా. విరాట్ విశాల్, గౌతమి గాయత్రి , హర్షిత్ వర్షిత్, కావ్య దివ్య, అలేహా సలేహలు, ప్రత్యక్ష ప్రణాళిక, రామలక్ష్మణ్, రామన్న లచ్చన్న ఇలా పదికి పైగా కవల జంట ఉన్నాయి.వీరిలో ప్రత్యక్ష ప్రణాళిక వయసు 10 ఏళ్లు కాగా.. వీరి స్థానిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతుండగా.. 11 ఏళ్ల గౌతమి, గాయత్రిలు ఇదే పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నారు. హర్షిత్, వర్షిత్ లు ఏడో తరగతి చదువుతున్నారు. వీరందరిదీ ఒకే పాఠశాల కావడం ఈ మూడు జంటల్లోని కవలలను గుర్తు పట్టలేక పాఠశాల సిబ్బంది.. ఉపాధ్యాయులు తికమక పడుతుంటారు. స్నేహితులైతే ఎవరు గౌతమో ఎవరు గాయత్రినో.. ఎవరు వర్షిత్ , ఎవరి హర్షిత్ నో తెలియక గందరగోళానికి గురవడం కామన్.విద్యాభ్యాసం కోసం గ్రామం నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే కావ్య దివ్య, అలేహ సలేహలు, రామ్ లక్ష్మణ్, విరాట్ విశాల్ విషయంలోను సేమ్ టూ సేమ్ సీన్. సాధారణంగా ఇద్దరు వ్యక్తులు ఒకే ముఖచిత్రంతో కనిపిస్తేనే చిత్రంగా అనిపిస్తుంటుంది. అలాంటి ఊరంతా కవలలే కనిపిస్తే వడ్డాడి గ్రామంలాగే ఉంటుందేమో. ఇలా కవలల కారణంగా జిల్లాలోనే తమ గ్రామం ప్రత్యేకంగా నిలవడం తమకు ఎంతగానో ఆనందాని స్తుందంటు న్నారు వడ్డాడి గ్రామస్తులు. అయితే ఇలాంటి ప్రత్యేకతకు కారణం మాత్రం గ్రామంలో స్వయంభువుగా వెలుసిన లక్ష్మి నారసింహుడి కృపాకటాక్షాలే అంటారు. వీరందరూ ఆ నృసింహుడి ప్రసాదంగానే భావిస్తున్నామంటున్నారు వడ్డాడి వాసులు. ఈ ప్రత్యేకతతో వడ్డాడి గ్రామం కవలల గ్రామంగా ఆదిలాబాద్ జిల్లాకు మరింత గుర్తింపును తెచ్చిపెట్టింది..

# హీటెక్కిన ఢిల్లీ పాలిటిక్స్

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ విసిరిన క్రేజీ ఛాలెంజ్.. ఢిల్లీ రాజకీయాల్ని హీటెక్కించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టయి శనివారమే బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. సంచలన ప్రకటన చేశారు. రెండురోజుల్లో రాజీనామా చేస్తా.. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటా.. ప్రజాక్షేత్రంలో పోరాడి.. కడిగిన ముత్యంలా బైటికొచ్చాకే మళ్లీ ముఖ్యమంత్రి అవుతా.. అరవింద్ కేజ్రీవాల్ విసిరిన ఓపెన్ ఛాలెంజ్ ఇది.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ చెప్పగానే, వద్దువద్దంటూ నినాదాలు చేశారు ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు. కానీ.. దోషిగా పడ్డ మరకను తుడిచేసుకోవాలి.. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు ఈ పదవి నాకొద్దు అన్నారు కేజ్రీవాల్. నేను అవినీతికి పాల్పడలేదని వాళ్లకూ తెలుసు.. నా పార్టీని చీల్చి, సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే వాళ్ల కుట్ర అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు కేజ్రివాల్.ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ నిర్ణయంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందే తాను నిరాకరించానని అన్నారు. 'రాజకీయాల్లోకి వెళ్లొద్దని.. సమాజానికి సేవ చేయాలని, దాంతో గొప్ప వ్యక్తి అవుతారని సూచించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇద్దరం కలిసి ఉన్నామని, రాజకీయాల్లోకి రావద్దని..సామాజిక సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో ఉండాలంటూ పదే పదే చెప్పానన్నారు. గతంలో సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఆ తర్వా అతని హృదయంలో ఉన్నది ఇప్పుడు లేదన్నారు.ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యేలను, పార్టీకి చెందిన ఓ నేతను ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రతో పాటు దేశ రాజధానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కేజ్రీవాల్.ప్రజలు నాకు నిజాయితీ సర్టిఫికేట్ ఇచ్చినప్పుడే ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటానని సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత అగ్నిపరీక్ష ఇవ్వాలనుకుంటున్నానన్నారు. నిజాయితీపరులమని ప్రజలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రిని అవుతానని, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడా ఆయన అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అధికారికంగా సంతకాలు చేయకూడదంటూ బెయిల్ షరతుల్లో పేర్కొంది సుప్రీంకోర్టు. ఈ నేపథ్యంలో తాను సిగ్నేచర్ పవర్ లేని సీఎంగా ఎలా ఉంటారంటూ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. అధికారాల్లేని ముఖ్యమంత్రిగా ఉండడం కంటే తప్పుకోవడమే బెటరని కేజ్రివాల్ నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే ఈ సంచలన ప్రకటన.ఇక షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ.. ఈ ఏడాది నవంబర్ నెలలోగానే మహారాష్ట్ర అసెంబ్లీతోపాటే ఢిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు సీఎం కేజ్రీవాల్. అసెంబ్లీని ముందస్తుగా రద్దు చేస్తే.. ఎలక్షన్ కమిషన్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి.

# జానీ మాస్టర్ పై లైంగిక వేధింపుల కేసు

హైదరాబాద్: తెలుగు, తమిళ చిత్రసీమలతో పాటు హిందీలోనూ పేరు ఉన్న నృత్య దర్శకుడు జానీ మాస్టర్ . ధనుష్, నిత్యా మీనన్, ప్రకాష్ రాజ్, భారతీ రాజా ప్రధాన పాత్రల్లో నటించిన 'తిరు చిత్రంబళం' సినిమాలో పాటకు గాను జాతీయ పురస్కారం కూడా అందుకున్నారు. ఇప్పుడు ఆయన మీద లైంగిక వేధింపుల కేసు నమోదు అయ్యింది. మాస్టర్ తనను కొంత కాలంగా వేధిస్తున్నారని, తన మీద లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని 21 సంవత్సరాల వయసు ఉన్న అమ్మాయి ఆరోపణలు చేసింది. సదరు మహిళా నృత్య దర్శకురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.జానీ మాస్టర్ మీద ఫిర్యాదు చేసిన అమ్మాయి ఆయనతో పాటు కొన్ని సినిమాలకు పని చేసినట్లు సమాచారం.



సాంగ్స్ షూటింగ్ కోసం చెన్నై, ముంబై వంటి నగరాలకు వెళ్ళినప్పుడు... అవుట్ డోర్ షూటింగ్ చేసే సమయాల్లో తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు సదరు మహిళ పేర్కొంది. అదే విధంగా , అలాగే హైదరాబాద్ సిటీలోని నార్సింగిలోని తన నివాసంలో కూడా పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జానీ మాస్టర్ మీద ఫిర్యాదు చేసిన మహిళ నార్సింగి నివాసి అయినప్పటికీ... ఆమె ఫిర్యాదు ఇచ్చినది మాత్రం రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో! ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తదుపరి విచారణ కోసం కేసును నార్సింగికి బదిలీ చేశారు. జానీ మాస్టర్ మీద ఐపీసీ అత్యాచారం (సెక్షన్ 376), క్రిమినల్ బెదిరింపులు (సెక్షన్ 506), స్వచ్ఛందంగా గాయపరచడం (సెక్షన్ 323)లోని క్లాజ్ (2) అండ్ (ఎన్) కింద కేసు నమోదు చేసినట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.ఇటీవల జానీ మాస్టర్ పేరు సినిమాలతో పాటు రాజకీయాల్లో వినబడుతోంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో ఆయన చేరారు. ఏపీ ఎన్నికల సమయంలో జనసేనాని పోటీ చేసి విజయం సాధించిన పిఠాపురం సహా పలు ప్రాంతాలు పర్యటించి ప్రచారం చేశారు. రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆయన మీద కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో వినబడుతోంది.ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ ఉన్నారు. కొన్ని నెలల క్రితం ఆయన మీద సతీష్ అనే మాస్టర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పలు ఆరోపణలు చేస్తూ వీడియో విడుదల చేశారు. అప్పుడు జానీ మాస్టర్ ప్రెస్ మీట్ పెట్టి తనపై చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోతానని చెప్పారు. కొందరు లేడీ డ్యాన్సర్లు, కొరియోగ్రాఫర్లకు ఫోన్ చేసి జానీకి వ్యతిరేకంగా మాట్లాడమని సతీష్ చెబుతున్నట్లు ఆయన భార్య అలీషా చెప్పారు.

# హైడ్రా పవర్స్ అజెండాగా కేబినెట్ భేటీ

హైదరాబాద్: హైదరాబాద్‌లో హైడ్రా దూకుడుతో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని కట్టడాలను హైడ్రా నేలమట్టం చేస్తుంది. ఇప్పటికే 200 ఎకరాలకుపైగా కబ్జా అయిన చెరువులు, కుంటల భూమికి విముక్తి కల్పించింది. బాధితులు కోర్టును ఆశ్రయిస్తున్నా.. కోర్టు తీర్పు వచ్చేలోగా కట్టడాలు నేలమట్టం అవుతున్నాయి. అయితే తాజాగా హైడ్రా చట్టబద్ధతనే ప్రశ్నిస్తూ కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి, హైడ్రాకు నోటీసులు జారీచేసింది. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆక్రమణలు కూల్చడాన్నీ కోర్టు తప్పు పట్టింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా స్పందించారు. హైడ్రాకు త్వరలో చట్ట బద్ధత వస్తుందని తెలిపారు. క్యాబినెట్ ఆమోదిస్తుందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతారని వెల్లడించారు. రంగనాథ్ చెప్పింది నిజం కాబోతోంది.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 20న జరుగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు డాక్టర్ బీఆర్ అబేద్కర్ సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగుతుంది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగగిన నష్టంపై ప్రధానంగా చర్చిస్తారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పరిహారంపైనా చర్చించే అవకాశం ఉంది. నిధుల కేటాయింపు.. పరిహారం ఏ జిల్లాకు ఎంత ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. ధరణి స్థానంలో కొత్తగా తెచ్చే భూమాత పోర్టల్‌పై కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. మూసీ ప్రక్షాళనపైనా చర్చిస్తారని సమాచారం. బీసీ కులగణనపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇక కీలకమైన హైడ్రాకు చట్టబద్ధత, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో బిల్డింగ్ అనుమతులు, ఎన్‌వోసీ జారీలో హైడ్రాను భాగస్వాములను చేయడం వంటి విషయాలపైనా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

హైడ్రాకు ఇప్పుడు ఉన్న అధికారాలతోపాటు కొత్తగా మరిన్ని అధికారాలు కల్పిస్తారని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా వంద పంచాయతీల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

# కుర్చీ సెంటిమెంట్ ఫాలో అవుతున్న మహేష్ గౌడ్

హైదరాబాద్: తెలంగాణ కొత్త పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించినప్పటికీ ఈక్వేషన్లు కుదరక టికెట్ దక్కని ఆయన్ని పార్టీ పదవి వరించింది. క్రమంలో మహేష్‌కుమార్ పాటిస్తున్న సెంటిమెంట్ ఆసక్తికరంగా మారింది. మహేష్ గౌడ్ కుర్చీ సెంటిమెంట్ ను చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారట. ఆయనకేంటి కుర్చీ సెంటిమెంట్ అని చర్చించు కుంటున్నారు. ఏవరు ఏమనుకుంటే ఏంటి. తనకు అదృష్టం తెచ్చిన కూర్చీని సెంటిమెంట్‌గా ఫాలో అవ్వడానికి ఫిక్స్ అయ్యారాయన. ఎవరి నమ్మకాలు వారివి మరి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీభవన్లో తాను కూర్చున్న కూర్చినే ఇప్పుడు ఆయన పీసీసీ చీఫ్ ఛాంబర్‌కి మార్పించుకున్నారు. దాంతో ఆ కుర్చీ టాక్ ఆఫ్ గాంధీభవన్ అయిపోయింది. ఆ కుర్చీ వల్లే ఆయనకు అదృష్టం వరించింది ఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ముఖ్యనేతలతో పాటు ఢిల్లీ పెద్దలు హాజరు య్యారు పార్టీ పెద్దలు పలువురు హాజరు కానుండటంతో గాంధీ భవన్ లో భారీ ఏర్పాట్లు చేశారు..అవన్నీ రోటీన్‌గా జరిగేవే అయినా ఒక కుర్చీ గురించి హస్తం పార్టీ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. గాంధీ భవన్‌లో ఉన్న ఓ కుర్చీ కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వీడదీయలేని బంధం ఉందంట. మహేష్ గౌడ్ ఎక్కడ ఉంటే అక్కడ ఆ కుర్చీ ఉండాలట. కుర్చీ వచ్చిన నాటి నుంచి మహేష్ గౌడ్‌కు అన్ని కలసి వచ్చాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. దాంతో ఇంతకీ ఆ కుర్చీ కథేంటో తెలుసుకోవాలని ఆందరూ ఆరా తీస్తున్నారు.మహేష్ గౌడ్ ఎన్ఎస్ యూఐ నుంచి పార్టీలో ఉన్నప్పటికీ ఆ కుర్చీ వచ్చిన తర్వాతే అన్ని కలసి వస్తున్నాయట. ఏ రోజైతే తన ఇంటికి ఆ కుర్చీ వచ్చిందో అనాటి నుంచి రాజకీయాల్లో అన్ని కలసి వచ్చాయని మహేష్ గౌడ్ చెపుతుంటారు. తన ఇంట్లోకి ఆ కుర్చీ రాగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చిందని సన్నితులతో చెప్తుంటా రంట. దాంతో గాంధీ భవన్‌లోని తన ఛాంబర్ లో ఇంటి దగ్గర ఉన్న కుర్చీ తెప్పించుకుని ఇన్ని రోజులు దాంట్లోనే కూర్చున్నారు. ఇప్పుడు పీసీసీ పదవి రావడం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ కుర్చీ లో అయితే కూర్చున్నారో అదే కూర్చిని తన కొత్త చాంభర్‌కు మార్పించుకున్నారు.

# డ్యామేజ్ కంట్రోల్ లో గులాబీ అధిష్ఠానం

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల మధ్య జరిగిన వార్.. బీఆర్ఎస్‌కు తలనొప్పిగా మారనుందా? బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు గులాబీ పార్టీని దెబ్బతీయనున్నాయా? అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని మూటగట్టుకుని కారు పార్టీ వచ్చే ఏడాది జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఓటమి నుంచి తప్పించుకోలేకపోవచ్చా? అసలే వరుస పరాజయాలతో నైరాశ్యంలోకి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీకి బూస్టప్ ఇవ్వడానికి అగ్రనాయకత్వం అనేకప్రయత్నాలు చేస్తున్నది. ఎమ్మెల్యేల వలసలకు అడ్డుకట్ట వేయడానికి ఆ పార్టీ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతున్నది. ఇంతలో ఉప్పెనలా దూసుకొచ్చాడు పాడి కౌశిక్ రెడ్డి. ఆయన ఫైర్.. తిరిగి ఆ పార్టీకే నష్టం కలిగించే ముప్పు ఉందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.ఇది వరకు ఉన్న ఆనవాయితీలో భాగంగా ప్రభుత్వం పీఏసీ చైర్మన్ పదవిని ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ప్రకటించింది. ఈ ప్రకటన తర్వాత రాష్ట్రంలో రాజకీయ దుమారం రేగింది. అరెకపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారని, లేదంటే చేరనట్టు నిరూపించుకోవాలని గులాబీ పార్టీ నాయకులు సవాళ్లు విసిరారు. పాడి కౌశిక్ రెడ్డి ఓ అడుగు ముందుకేసి ఆయన నిజంగానే తమ పార్టీలోనే ఉన్నారంటే.. గులాబీ కండువా పట్టుకుని ఆయన ఇంటికి వెళ్లతానని, ఆ తర్వాత ఆయన ఇంటిపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తానని సవాల్ చేశారు. ఆ తర్వాత ప్రతి సవాల్ చేసిన అరెకపూడి గాంధీ.. నేరుగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు. ఉభయ వర్గాల మధ్య ఘర్షణలు, పూల కుండీలు, టమాటలు, గుడ్లు విసిరేసుకున్నారు. ఈ ఉద్రిక్తతల తర్వాత ఒకరిపై ఒకరు తీవ్ర వ్యాఖ్యలు చేసుకున్నారు.అరెకపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని దూషించారు. ఇక పాడి కౌశిక్ రెడ్డి కూడా దూషణల పర్వం సాగించారు. అదే క్రమంలో అరెకపూడి గాంధీ ఆంధ్రోడని, ఆయన ఇక్కడి నుంచి వెళ్లిపోవాలన్నారు. తాను నికార్సైన తెలంగాణ బిడ్డనని, ఇక్కడ తాను భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని బీఆర్ఎస్ కూడా భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే వెంటనే నష్టనివారణ చర్యలకు పూనుకుంది.ఈ వ్యాఖ్యలు కలకలం రేపిన తర్వాత కౌశిక్ రెడ్డి తనకు ఆంధ్రా సెటిలర్లపై గౌరవం ఉన్నదని, తాను కేవలం అరెకపూడిని ఉద్దేశించి మాత్రమే మాట్లాడానని సర్దిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. తమ అధినాయకుడు ఆంధ్రా సెటిలర్ల కాలికి ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానని చెప్పాడని గుర్తు చేశారు. తాజాగా శనివారం కూడా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ వ్యాఖ్యల తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేశారు. తాము ఆంధ్రా సెటిలర్లకు ఎలాంటి హానీ తలపెట్టమని, తమ పదేళ్ల పాలనలో వారు ఎంతో సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉన్నారని వివరించారు.ప్రాంతీయతను రేకెత్తించే విధంగా కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపడం మూలంగానే కేటీఆర్ ఈ రోజు వివరణ ఇవ్వాల్సి వచ్చిందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. వాస్తవానికి ఆంధ్రా సెటిలర్లు అధికంగా ఉండే జీహెచ్ఎంసీ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు వచ్చాయి. కౌశిక్ రెడ్డి ఎపిసోడ్‌లో జోక్యం చేసుకుంటే అది తమ కుర్చీకే ముప్పు తెస్తుందని భావించి గ్రేటర్‌లోని కీలక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మిన్నకుండిపోయారని రాజకీయ పండితులు చెబుతున్నారు. తలసాని, మల్లారెడ్డి, పద్మారావు, వివేకానంద వంటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. కౌశిక్ రెడ్డి వర్సెస్ అరెకపూడి గాంధీ ఎపిసోడ్‌పై కామెంట్ చేయలేదు.

సెటిలర్లకు వ్యతిరేకంగా కామెంట్ చేయడం.. తమ ఓటు బ్యాంకుకు ముప్పు తేవచ్చని భావించి ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు.వచ్చే ఏడాది జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ వెంట ఉన్న ఆంధ్రా సెటిలర్లు.. పాడి కౌశిక్ వ్యవహారంతో పార్టీకి దూరం కావొచ్చనే భయాలు వ్యక్తమవుతున్నాయి. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సీట్లకు గండిపెడుతూ బీజేపీ అనూహ్యంగా రాణించింది. ఎంఐఎం పరోక్ష సహకారంతో బీఆర్ఎస్ జీహెచ్ఎంసీని హస్తగతం చేసుకుంది. ఇప్పుడు బీఆర్ఎస్ వెంట ఎంఐఎం ఉన్నట్టు కనిపించడం లేదు. అలాగే.. బీజేపీ కూడా దూకుడు పెంచింది. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీని కైవసం చేసుకోవడానికి పట్టుదలగా ఉన్నది. ఇప్పటికే పలువురు గ్రేటర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇలాంటి తరుణంలో కౌశిక్ రెడ్డి ఆంధ్రా సెటిలర్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పర్ఫార్మెన్స్‌కు గండి కొట్టే ముప్పు ఉన్నదని విశ్లేషణలు వస్తున్నాయి.

# క్షుద్రపూజల అనుమానంతో హత్య

రాయ్ పూర్: ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. చేతబడి, క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు మహిళలతోసహా ఐదురుగురిని గ్రామస్థులు దారుణంగా కొట్టి చంపారు. ఈ సంఘటన కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్తాల్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను మౌసం కన్న (34), మౌసం బిరి, మౌసం బుచ్చా (34), మౌసం అర్జో (32), కర్కా లచ్చి (43), 11-నెలల కుమారుడు యష్ణా గుర్తించారు. అప్రమత్తమైన పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ గ్రామంలోని ఐదుగురిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న సుక్మా జిల్లా ఇక్తాల్ గ్రామంలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది.ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్ జిల్లా నుంచి సెప్టెంబర్ 13న ఇద్దరు దంపతులను, మరో ఇద్దరు మహిళను తీసుకొచ్చి గ్రామస్థులంగా దారుణంగా హింసించి, చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఓ చిన్నారి కూడా మరణించింది. వీళ్లంతా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. ఇద్దరు దంపతులు, భర్త ఇద్దరు సోదరీమణులు, చిన్నారిని సుత్తి, పదునైన ఆయుధాలతో కొట్టి చంపారు. ఆ గ్రామస్థులకు చేతబడి చేస్తున్నారనే అనుమానం కలగడంతో ఈ దారుణానికి పాల్పడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పసికందుతో సహా ఛిద్రమైన మృతదేహాలను చూసి నివ్వెరపోయారు. ఈ ఘటన రాష్ట్రంలో పెను సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని బలోడా బజార్ ఎస్పీ విజయ్ అగర్వాల్ చెప్పారు.హబాధితులు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో కుటుంబంపై దాడి చేశారని తెలిపారు.ఈ హత్యలు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కస్డోల్‌లోని ఛార్‌చెడ్ గ్రామంలో జరిగాయి. వీరందరినీ సుత్తి, పదునైన ఆయుధాలతో దారుణంగా కొట్టి చంపారు. ఆ సమయంలో ఇంట్లో లేకపోవడంతో అదే కుటుంబానికి చెందిన వృద్ధురాలు ప్రాణాలతో బయటపడిందని ఎస్పీ విజయ్ అగర్వాల్ తెలిపారు. కాగా మూడు రోజుల క్రితం ఇదే విధమైన ఘటన భాతపరా జిల్లాలో చోటుచేసుకుంది. చేతబడి చేస్తున్నాడని ఆరోపిస్తూ ఓ కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులను దారుణంగా హత్య చేశారు.

# అనుమానంతో హత్య

మెదక్: మానవ సంబంధాలు రోజురోజుకూ దిగజారి పోతున్నాయి..వివాహేతర సంబంధాలు పెనుభూతంగా మారి ప్రాణాలు తీస్తున్నాయి. ఒకవైపు భర్తను భార్య మోసం చేస్తుంటే, మరోవైపు భార్యను భర్త మోసం చేస్తున్నాడు. కొంత మంది కేవలం అనుమానం పెంచుకుని భాగస్వామి ప్రాణాలు తీసేస్తున్నారు. దీంతో వారి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతోంది. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి సంగారెడ్డి జిల్లా అందోల్‌లో చోటు చేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న వ్యక్తి ఆమె గొంతు నులిమి హత్య చేశాడు.పూర్తి వివరాల్లోకి వెళ్తే అందోల్‌కు చెందిన నర్సింహులు, ఇందిర దంపతులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు..భార్యకు వివాహేతర సంబంధం ఉందని నమ్మిన నర్సింహులు తరచూ ఆమెతో గొడవకు దిగేవాడు. ఇదే విషయమై వారి మధ్య ఆదివారం సంవాదం జరిగింది. దీంతో ఇద్దరూ ఘర్షణకు దిగారు. తీవ్ర కోపోద్రిక్తుడైన భర్త ఆమెను గొంతు నులిమి చంపేశాడు..అనంతరం ఏమీ తెలియనట్లు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామం అందోల్‌కు తీసుకెళ్లాడు. ఇందిరది సాధారణ మరణంగానే కుటుంబ సభ్యులు, బంధువులను నమ్మించే ప్రయత్నం చేశాడు నర్సింహులు.అయితే మృతురాలి బంధువులు, స్థానికులంతా నిందితుడ్ని గట్టిగా నిలదీయడంతో భార్య ఇందిరను గొంతు నులిమి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు.

స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసిన జోగిపేట పోలీసులు.. నిందితుడు నర్సింహులను అదుపులోకి తీసుకున్నారు..పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# కాంగ్రెస్ బ్రహ్మాస్త్రం ...

హైదరాబాద్: తెలంగాణలో ఫిరాయింపు రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు 10 మంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరిపోగా, వారిలో ముగ్గురిపై అనర్హత కత్తి వేలాడుతోంది. మిగిలిన ఏడుగురిపైనా చర్యలకు బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో చేరిన మొత్తం పది మంది ఎమ్మెల్యేల రక్షణకు ప్రభుత్వ పెద్దలు భారీ వ్యూహం రచించారంటున్నారుబీఆర్ఎస్ ఎల్పీ విలీనమే అజెండాగా ఇన్నాళ్లు పావులు కదిపిన కాంగ్రెస్? తన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలంటే ఆ పార్టీ నుంచి 26 మంది ఎమ్మెల్యేలు బయటకు రావాల్సివుంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు అధికారికంగా 38 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఇందులో 10 మంది కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. ఇక మిగిలిన 28 మందిలో 16 మందిని కలుపుకోవాలని శతవిధాలా ప్రయత్నం చేసిన కాంగ్రెస్? ప్రస్తుతానికి చేతులెత్తేసినట్లు చెబుతున్నారు.ప్రభుత్వం ఆశించినట్లు బీఆర్ఎస్ నుంచి చేరేందుకు మిగిలిన ఎమ్మెల్యేలు ఆసక్తి చూపకపోవడం?. ఈ లోగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్? సభాపతిపై ఒత్తిడి పెంచేందుకు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హైకోర్టు కూడా బీఆర్ఎస్‌కు అనుకూలంగా తీర్పునివ్వడంతో ప్రభుత్వం ప్లాన్ బీ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.హైకోర్టు సూచనలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా వేటు వేయాల్సివుంటుందని ఆందోళన చెందిన కాంగ్రెస్ పార్టీ? తన అమ్ములపొదిలో ఉన్న బ్రహ్మాస్త్రాన్ని బయటకు తీసినట్లు చెబుతున్నారు. శాసనసభ నిబంధనల ప్రకారం ఏదైనా రాజకీయ పార్టీ నుంచి నాలుగో వంతు సభ్యులు బయటకు వచ్చి తమను సెపరేట్ గ్రూప్‌గా గుర్తించాలని కోరితే అనర్హత వేటు నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దీంతో కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు త్వరలో స్పీకర్‌ను కలిసి తమను ప్రత్యేక వర్గంగా గుర్తించాలని కోరనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇప్పటివరకు గుట్టుగా ఉంచిన కాంగ్రెస్ ప్లాన్ తాజాగా లీకైంది. ఈ వ్యూహం ప్రకారమే కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్‌గా నియమించారంటున్నారు. అయితే కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేకు పీఏసీ పదవి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ నిలదీయడం? దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేస్తూ వ్యవహారాన్ని రచ్చ చేయడంతో కాంగ్రెస్ అసలు ప్లాన్ బయటపడిందని అంటున్నారు. మూడు రోజులుగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, పీఏసీ చైర్మన్ గాంధీ మధ్య వివాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

ఈ గొడవకు దారితీసిన పీఏసీ చైర్మన్ నియామకానికి?. పది మంది ఎమ్మెల్యేలను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలనే అసలు వ్యూహమే కారణమంటున్నారు. గాంధీ కాంగ్రెస్‌లో చేరినా, ప్రతిపక్ష నేతగా చూపిస్తూ పీఏసీ చైర్మన్‌గా నియమించడంతో టెక్నికల్‌గా మిగిలిన ఎమ్మెల్యేలకూ రక్షణ కల్పించొచ్చని కాంగ్రెస్ ఆశిస్తోంది. అయితే దీనిపై న్యాయపరమైన సలహాలు తీసుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు నేడో.. రేపో ఈ వ్యూహాన్ని అమలు చేయొచ్చని టాక్ నడుస్తోంది.

# న్యూ సాఫ్ట్ వేర్.. ఒకటే క్లిక్

వరంగల్: తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సరికొత్త సాఫ్ట్ వేర్ అస్త్రంతో సైబర్ నేరగాళ్లకు చెక్ పెడుతోంది. దేశవ్యాప్తంగా ఎక్కడ నేరం జరిగినా నిందితుడి ఆచూకీ తెలుసుకోవడం సహా.. అతనికి సంబంధించిన సమాచారం పూర్తిగా తెలుసుకునేలా సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటున్నారు. సైబర్ నేరాల దర్యాప్తులో టీజీసీఎస్బీ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఈ క్రమంలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రత్యేక అవార్డును సైతం ప్రకటించింది. 'సైకాప్స్' పేరుతో చేసిన ప్రయోగం మంచి ఫలితాలు ఇస్తుండడంతో ఇదే తరహా టూల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పోలీసులు చర్యలు చేపట్టారు. సాంకేతికత పెరిగే కొద్దీ కొత్త కొత్త పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ఏడాది తొలి 6 నెలల్లోనే రాష్ట్రంలో 10 వేలకు పైగా కేసులు నమోదు కావడం ఆందోళన కలిగించింది. నిందితులు ఇతర దేశాలు, రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతుండడంతో వారిని కనిపెట్టడం అధికారులకు సవాల్‌గా మారింది. దీన్ని అధిగమించేలా సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త సాఫ్ట్ వేర్‌ను రూపొందించింది. సైబర్ నేరస్థుడు వాడిన ఫోన్ నెంబరును ఈ సాఫ్ట్ వేర్ ద్వారా నమోదు చేస్తే.. పూర్తి వివరాలు తెలుస్తాయి. ఆ నెంబరుతో దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఎన్ని కేసులు నమోదయ్యాయి.?. ఆ సిమ్ ఎవరి పేరుతో ఉంది.?. ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఉంది.?. ఈ నెంబరు ద్వారా ఎన్ని సోషల్ మీడియా ఖాతాలు ఉన్నాయి.?. ఎన్ని బ్యాంకు ఖాతాలు ఆ నెంబరుకు అనుసంధానమై ఉన్నాయి.?. వంటి వివరాలన్నీ పూర్తిగా క్షణాల్లో తెలుస్తాయి. ఒక్కసారి ఈ సమాచారం తెలిస్తే ఆ నేరాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

పట్టుబడ్డ నిందితుడు మళ్లీ నేరాలకు పాల్పడకుండా సాఫ్ట్ వేర్ ద్వారా సేకరించిన వివరాలన్నీ కేసులు నమోదైన ఆయా రాష్ట్రాలతో పంచుకోవడం సాధ్యమవుతుంది.

నిందితుడు ఎక్కడ పట్టుబడ్డా మిగతా రాష్ట్రాలు సైతం పీటీ వారెంట్ మీద తీసుకెళ్లి విచారించి, తమ కేసుల్లోనూ అరెస్ట్ చూపించే వెసులుబాటు ఉంటుంది.

దేశవ్యాప్తంగా నమోదైన నేరాల సంఖ్యను న్యాయస్థానంలో చూపి నిందితునికి బెయిల్ రాకుండా చెయ్యొచ్చు. అలాగే, మళ్లీ నేరాలకు పాల్పడకుండా చెక్ పెట్టొచ్చు.

సిమ్ కార్డు, సోషల్ మీడియా, బ్యాంక్ ఖాతాలతో పాటు ఫోన్లు కూడా బ్లాక్ చెయ్యించొచ్చు. ఇలా తెలంగాణ సైబర్ బ్యూరో అధికారులు ఈ ఏడాది జూన్ నెలాఖరు వరకూ 36,749 సిమ్ కార్డులు, 8,300 ఫోన్లు బ్లాక్ చేయించారు.

671 మంది సైబర్ నేరగాళ్లు దేశవ్యాప్తంగా 77 వేల మోసాలకు పాల్పడినట్లు గుర్తించగలిగారు. ఈ ఆధునిక సాంకేతికత ద్వారా అసలు నేరస్థుడిని పోలీసులు సులువుగా గుర్తిస్తున్నారు. దీన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టారు.

అటు, అపరిచిత కాల్స్, లింక్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ బ్యూరో అధికారులు సూచిస్తున్నారు.

# ఒక్కో పార్టీ..ఒక్కో రకంగా

సెప్టెంబర్ 17

హైదరాబాద్: సెప్టెంబర్ 17.. 1948.. తెలంగాణ ప్రజల బతుకును మార్చిన తేదీ ఇది. అందుకే సెప్టెంబర్ 17 వచ్చిందంటే.. రాజకీయ పార్టీలు ఎప్పుడూ లేని విధంగా యాక్టివ్ అవుతాయి. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. సెప్టెంబర్ 17పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. ఒక పార్టీ విలీనం అంటే.. మరో పార్టీ విమోచనం అని.. ఇంకో పార్టీ విద్రోహం అని సెప్టెంబర్ 17వ తేదీకి రాజకీయ రంగు పులుముతున్నాయి. దీంతో అసలు సెప్టెంబర్ 17వ తేదీని ఏమని జరుపుకోవాలనే చర్చ తెరపైకి వస్తోంది.

విలీనం..

ఒకప్పుడు హైదరాబాద్ స్టేట్‌ను పాలించిన నిజాంకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అభిమానులు ఉన్నారు. వారిని నొప్పించకుండా ఉ ఒడేందుకు.. వారి ఓట్ల కోసం.. ఒక రాజకీయ పార్టీ విలీనం అనే స్లోగన్‌ను వాడుతోంది. దీని కారణంగా.. అటు హిందు సమాజం.. ఇటు ముస్లీం ప్రజలు ఇబ్బంది పడకుండా ఉంటారనేది పొలిటికల్ ప్లాన్. సెప్టెంబర్ 17 1948లో హైదరాబాద్ స్టేట్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేశారని.. అందుకే ఈ పదాన్ని వాడుతున్నట్టు సదరు పొలిటికల్ పార్టీ నేతలు చెబుతుంటారు.

విమోచనం..

హైదరాబాద్ స్టేట్ ఇండియన్ యూనియన్‌లో విలీనం కాక ముందు.. ఈ ప్రాంతంలో ఆటవిక పాలన కొనసాగేదనే వాదనలు ఉన్నాయి. నిజాం పాలకులు తమ ప్రైవేట్ సైన్యంతో అమాయక ప్రజలపై దాడులు చేసేవారని.. వారికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని చరిత్రకారులు చెబుతుంటారు. ముఖ్యంగా రజకార్లు తెలంగాణ ప్రాంతంలోని ప్రజలపై దాడులు చేస్తూ.. వారిని బానిసలుగా చూసేవారని వ్యాఖ్యానిస్తుంటారు. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ స్టేట్ ఇండియన్ యూనియన్‌లో కలిసిన రోజును విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని నిజాంకు వ్యతిరేకంగా ఉండే రాజకీయ పార్టీ నాయకులు చెబుతుంటారు.అదే రోజు హైదరాబాద్ వినాయకుడి నిమజ్జనోత్సవం ఉంది. అటు సెప్టెంబర్ 17 వేడుకలు.. ఇటు నిమజ్జనోత్సవం ఉండడంతో హైదరాబాద్‌లో వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆ రోజు దాదాపు 25వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సిటీలో 15వేల మంది పోలీసులు, జిల్లాల నుంచి మరో 10 వేల మంది పోలీసులను రప్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. నగరంలో భారీ వినాయకుడైన ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మధ్యాహ్నం 1.30 గంటలలోపు నిమజ్జనం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఇప్పటికే నిర్వాహకులతో పోలీసులు చర్చలు కూడా జరిపారు. మరోవైపు.. సాగర్ వైపు వచ్చే విగ్రహాలకు ఎక్కడా ఆటంకం కలగకుండా మూడు కమిషనరేట్ల పరిధిలో పలు సూచనలు చేశారు. వీలైనంత తొరగా నిమజ్జనం పూర్తిచేసేలా ప్లాన్ చేస్తున్నారు.ఒకే రోజు ఇలా రెండు పెద్ద పండుగలు రావడంతో అటు నగర పోలీసులకు కూడా పెద్ద టాస్క్‌లా మారింది. ముఖ్యంగా సిటీ పోలీసులకు పెద్ద చాలెంజింగ్‌గా మారింది. మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా రెండు పెద్ద పండుగలు ఒకే రోజు రావడం.. వాటిని ఎదుర్కొనే పరిస్థితి రావడంతో పోలీసులు సవాల్‌గా తీసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నారు.

విద్రోహం..

1948 సెప్టెంబర్‌కు ముందు హైదరాబాద్ స్టేట్‌ను పాలించిన నిజాంకు తెలంగాణ ప్రాంతంలో మద్దతుదారులు ఉన్నారు. వీరు అప్పుడూ.. ఇప్పుడూ ఒకే మాట చెబుతుంటారు. భారత సైన్యం అక్రమంగా నిజాం సంస్థానాన్ని ఆక్రమించిందని.. అందుకే సెప్టెంబర్ 17వ తేదీని విద్రోహ దినంగా జరుపుకోవాలని చెబుతుంటారు. నిజాం పాలకులకు, హైదరాబాద్ స్టేట్ ప్రజలకు ఈ రోజు ద్రోహం జరిగిందని ఆరోపిస్తుంటారు. అందుకే ప్రస్తుత తెలంగాణలోని పలు ప్రాంతాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తుంటారు. హైదరాబాద్ స్టేట్ ఇండియన్ యూనియన్‌లో కలవక ముందు.. ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు జరిగాయి. ముఖ్యంగా హిందు సమాజంలోని ఎక్కువ వర్గాలు నిజాం పాలనను వ్యతిరేకించాయి. ఇండియన్ యూనియన్‌లో కలపాలని డిమాండ్ చేశాయి. అదే సమయంలో.. హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక దేశంగా ఉండాలని ముస్లీం సమాజంలో ఎక్కువ మంది కోరుకునే వారు. అయితే.. నిజాం పాలనకు మద్దతిచ్చే హిందువులు, నిజాం పాలనను వ్యతిరేకించే ముస్లింలు లేకపోలేదు. కానీ.. ఎక్కువ మంది హిందువులు నిజాంకు వ్యతిరేకంగా.. ఎక్కువ మంది ముస్లింలు నిజాంకు మద్దతుగా నిలిచారన్నది మాత్రం వాస్తవం.తెలంగాణలో ముస్లీం ఓటింగ్ దాదాపు 10 శాతంపైనే ఉంది. దీంతో వారి ఓట్ల కోసం రాజకీయ పార్టీలు నిజాంకు వ్యతిరేకంగా మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ వారిని నొప్పించకుండా సెప్టెంబర్ 17న కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి. కానీ.. బీజేపీ మాత్రం మొదట్నుంచి.. నిజాం వ్యతిరేక స్టాండ్ తీసుకొని.. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని.. అందుకు తగ్గటే కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా పాలన పేరుతో కార్యకమాలు నిర్వహించేందుకు సిద్ధమైంది.

# పల్లెల్లో దోమల బెడద

అదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత శాఖల ఉద్యోగులతో.. సమన్వయ సమావేశం నిర్వహించి పల్లెల శుభ్రతపై దిశానిర్దేశం చేశారు. కానీ ఆయా శాఖలు మాత్రం పూర్తిస్థాయిలో దృష్టిసారించడం లేదనే ఆరోపణలున్నాయి. మరోపక్క పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయి. దీంతో పల్లెలు నిధుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు కూడా డబ్బుల్లేని పరిస్థితి ఉందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.జిల్లాలో జ్వరాల తీవ్రత పెరిగిపోతోంది. జ్వర బాధితులతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులన్ని రద్దీగా మారాయి. పల్లె, పట్టణం తేడా లేకుండా అనేక ప్రాంతాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వైరల్ జ్వరాలతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు వస్తున్నాయి. ఇప్పటికే వైద్యఆరోగ్యశాఖ పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అదుపు చేసే చర్యలు చేపట్టింది. అనేక పల్లెలు జ్వర బాధితులతో మంచానపడ్డాయి. తాజాగా.. ఖానాపూర్ మండలంలో ఇంటికొకరు చొప్పున జ్వరంతో మంచం పట్టగా.. వైద్యాధికారులు స్పందించి అక్కడ శిబిరం ఏర్పాటుచేసి చికిత్స అందించారు. ఈ జ్వరాలన్నింటికీ పారిశుధ్య లోపమే ప్రధాన కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పల్లెల్లో నిధుల కొరత కారణంగా రెగ్యూలర్ గా చేపట్టాల్సిన కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతోందని తెలుస్తోంది. ఇటీవల ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేసినప్పటికి పారిశుధ్య కార్మికుల వేతనాలకే సరిపోయాయని తెలుస్తోంది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1512 పంచాయతీలు ఉండగా.. ఆదిలాబాద్లో 468, మంచిర్యాలలో 311, నిర్మల్ జిల్లాలో 396, కుమురంభీం ఆసిఫాబాద్ లో 335 పంచాయతీలున్నాయి. వర్షాల కారణంగా పల్లెలన్ని పచ్చదనం సంతరించుకుంటున్నా.. స్వచ్ఛదనం లేకపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పల్లెల్లో ఇండ్ల చుట్టూ మురికినీరు నిల్వ ఉండటం.. ఏపుగా పిచ్చిమొక్కలు పెరగడం.. రోడ్ల పక్కనే గడ్డి మొలవడం.. ఖాళీ స్థలాలు చెత్తచెదారంతో నిండిపోవడం వంటి కారణాలతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. మురికి కాల్వలు, అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడం, దోమల మందు ఫాగింగ్ చేయడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉండగా.. నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పట్టణాల్లో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికి దోమల నివారణకు ఫాగింగ్ చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.పంచాయతీ కార్యదర్శులు చిరుద్యోగులు కావడం.. సామగ్రి కొనుగోలుకు రూ.లక్షల్లో ఖర్చు కావడం వంటి సమస్యల కారణంగా సొంతంగా డబ్బులు పెట్టుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ సమస్య మీద దృష్టిసారించాల్సిన ప్రత్యేక అధికారులు మనకెందుకులే అనే భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరూ పట్టించుకోకపోవడం కారణంగా.. పల్లెల్లో దుర్గంధంతో జ్వరాలు ప్రబలడానికి కారణమవుతోందనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అపరిశుభ్రత పట్ల శ్రద్ద వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# దళిత బందు రెండవ విడత నిధుల కోసం అర్ధనగ్న ప్రదర్శన...

జమ్మికుంట: దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలని జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శన చేసిన బాధితులు, ఇప్పటికే దళిత బందు విడుదల చేయాలని అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల పట్ల వివక్షత చూపుతున్నాడని, దళితులు ఆర్థికంగా ఎదగడం ముఖ్యమంత్రి కి ఇష్టంలేనట్టు వ్యవహరిస్తున్నాడని,ఈ వైఖరి మార్చుకోకపోతే దళితుల ఉగ్రరూపం చూడాల్సివస్తుందని సాధన సమితి సభ్యులు అన్నారు. దళితబందు పథకంలో వాహనాల స్కీం పెట్టుకున్న వారికీ పూర్తిస్థాయిలో 10లక్షలు మంజూరు చేసినట్టు షాపుల స్కీం పెట్టుకున్న వారికీ కూడా మిగతా 5 లక్షలు మంజురు చేసి దళితుల అభ్యున్నతికి తోడ్పడాలని లేని పక్షంలో దళితులము అంత ఏకమై హైదరాబాద్ నడిబోడ్డున వెలసంఖ్యలో వచ్చి దళితుల సత్తా ఏంటో ఈ ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని మండిపడ్డారు.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి సర్పంచ్ ఎన్నికల లోపు దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేసేవిదంగా చొరవ తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, కోడెపాక రక్షిత్,గాజుల కూమర్,మహంకాళి రమేష్,రామంచ శ్రీకాంత్, పాత రాజేష్, ప్రవీణ్, సరిత,అరుణ, సుమారు 200 మంది బాధితులు

పాల్గొన్నారు..

# ఢిల్లీ, ముంబై... తర్వాత హైదరాబాదే...

హైదరాబాద్: ఒకప్పటిలాగా జనం లేరు. వెనుకటి కాలంలో లాగా అత్తెసరు జీవితాలు కాదు. అంతంత మాత్రం జీతాలు కాదు. డబ్బు సంపాదన పెరిగింది. హై ఎండ్ లైఫ్ స్టైల్ అలవాటయింది. తినే తిండి దగ్గర నుంచి.. తొడుక్కునే దుస్తుల దాకా ప్రతి విషయంలోనూ లగ్జరీ సర్వసాధారణమైపోయింది. ఈ క్రమంలో డబ్బు ఖర్చుకు ఎవరూ వెనుకాడటం లేదు. ప్రతి విషయంలోనూ రిచ్ నెస్ చూపిస్తున్నారు. మారిన ప్రజల జీవన శైలికి అనుగుణంగానే కొత్త కొత్త ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయి. వాటిని ఒకే చోట విక్రయించేందుకు షాపింగ్ మాల్స్ ఏర్పాటవు తున్నాయి.. అయితే ఒకప్పుడు షాపింగ్ మాల్స్ అంటే ముంబై లేదా ఢిల్లీ ప్రాంతాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. కాల క్రమం లో ఈ రెండు నగరాలు మరుగున పడ్డాయి. వాటి స్థానాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటైన షాపింగ్ మాల్స్ ఆక్రమించాయి. హైదరాబాదులో గచ్చిబౌలి ప్రాంతంలో ఏర్పాటైన శరత్ సిటీ క్యాపిటల్ మాల్ భారత దేశంలోనే అత్యధికంగా ప్రజల సందర్శించే టాప్-25 మాల్స్ లో స్థానం సంపాదించుకుంది. ఈ జాబితాను బెంగళూరు కేంద్రంగా పనిచేసే జియో ఐక్యూ అనే సంస్థ వెల్లడించింది.. శరత్ సిటీ క్యాపిటల్ మాల్ ను రోజుకు సగటున 19,105 మంది సందర్శిస్తారు. అత్యధికంగా ప్రజలు సందర్శించే షాపింగ్ మాల్స్ జాబితాలో శరత్ సిటీ క్యాపిటల్ మాల్ 9వ స్థానంలో ఉంది. దీని విస్తీర్ణం 27 లక్షల చదరపు అడుగులు. 2017లో శరత్ గ్రూప్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ షాపింగ్ మాల్ ఏర్పాటయింది. షాపింగ్ మాల్ లో వందలాది సంస్థలు తమ బ్రాండ్లను విక్రయించేందుకు దుకాణాలను ఏర్పాటు చేశాయి. ఏషియన్ సినిమాస్, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ.ఎం.బి సినిమాస్ శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లోనే ఉంది. ఇందులో సినిమాలు చూసేందుకు ప్రతిరోజు వందలాది మంది ప్రేక్షకులు వస్తూ ఉంటారు. శరత్ సిటీ క్యాపిటల్ మాల్ రిటైల్ విస్తీర్ణం 19 లక్షల 13 వేల చదరపు అడుగులు. ఇది 8 ఫ్లోర్లతో ఉంది.శరత్ సిటీ క్యాపిటల్ మాల్ తర్వాత కూకట్ పల్లిలోని నెక్సస్ మాల్ ఎనిమిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ముంబైలోని రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్ నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ దీనిని నిర్మించింది. ఇందులో కూడా సుప్రసిద్ధమైన బ్రాండ్లకు సంబంధిం చిన సంస్థలు విక్రయాలు సాగిస్తుంటాయి. దేశంలోనే ప్రసిద్ధమైన సంస్థలు తమ ఉత్పత్తులను ఇక్కడ విక్రయిస్తుంటాయి. హైదరాబాద్ నగరం విస్తరించడం.. ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందడంతో.. ఈ షాపింగ్ మాల్స్ నిత్యం జనంతో కిటకిటలాడుతు న్నాయి. అంతేకాదు వివిధ వేడుకలకు వేదికలుగా మారుతు న్నాయి.. ఇక ఢిల్లీలోని వేగాస్ మాల్ రోజుకు సంఘటన 26,212 మంది సందర్శకులతో మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానంలో ఎ3ూ ఈస్ట్ సెంటర్ మాల్ కొనసాగుతోంది. ఈ షాపింగ్ మాల్ ను రోజుకు 24,282 మంది సందర్శిస్తుంటారు. ముంబైలోని ఫినిక్స్ మార్కెట్ సిటీ లోని షాపింగ్ మాల్ ను 23,000 మంది సందర్శిస్తుంటారు.

# వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసింది సాయుధ పోరాటమే

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**- నల్లగొండ మండలం అప్పాజిపేటలో పీఎన్ఎం శౌర్యయాత్ర**



నల్లగొండ: వెట్టి చాకిరీ నుంచి ప్రజలను విముక్తి చేసింది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట మేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులను స్మరిస్తూ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్యయాత్ర ఆదివారం రాత్రి నల్ల గొండ జిల్లా నల్లగొండ మండలం అప్పాజి పేట గ్రామానికి చేరింది. సమరయోధులు ఎర్రబోతు రామిరెడ్డి స్థూపం వద్ద అరుణాంజలి ఘటించి.. ప్రదర్శ నగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బహిరంగ సభ నిర్వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగార న్నారు. వారి వారసత్వాన్ని ముందుకు తీసుకపోవడం కోసం సీపీఐ(ఎం) కృషి చేస్తోందని చెప్పారు. ఆ పోరాటం భూస్వాములకు, జాగీర్దార్లకు, నైజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిందని తెలిపారు. రావి నారాయణరెడ్డి, బొమ్మ గాని ధర్మబిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి, భీంరెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట్ నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి నాయకులు ఎంతో మంది నాయకత్వం వహించి తుపాకీ ఎక్కువ పెట్టి పోరాడారని వివరించారు. ఎర్రబోతు రామిరెడ్డి పదహారేండ్ల వయసులోనే కోర్టులో 'విప్లవం వర్ధిల్లాలి' అని నినాదం చేసిన గొప్ప పోరాటయోధుడని అన్నారు. వారిపై ఎలాంటి కేసులు లేకుండానే అనేక కుట్ర కేసులు పెట్టి జైల్లో నిర్బంధించి ఉరిశిక్ష వేశారని గుర్తు చేశారు. మునుగోడు మండలం పలివెల కొంపల్లి గ్రామాల్లో భూస్వాముల అరాచకత్వాలకు వ్యతిరేకంగా కొండవీటి గుర్నాథ్‌రెడ్డి, జగన్ రెడ్డితోపాటు వారి అన్నదమ్ములు ఊకొండి గ్రామానికి చెందిన ధర్మభిక్షం సహచర్యంతో రామిరెడ్డి అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో నాయకుల పోరాట చరిత్రను గుర్తు చేశారు. ఈ సభలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, ఎర్రబోతు రామిరెడ్డి సతీమణి సక్కు బాయమ్మ, కుమారుడు భాస్కర్‌రెడ్డి, పి.నర్సిరెడ్డి, కొండా అనురాధ, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, నాయకులు పోల సత్యనారాయణ, నలపరాజు సైదులు, బొల్లు రవీందర్, గుండాల యాదగిరి పాల్గొన్నారు.

# ప్రాచీన ఆలయాల్లో మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు పూజలు

మంథని: మంథని పట్టణం లోని అతి ప్రాచీన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ భారత మాజీ క్రికెటర్ వేంకటపతి రాజు దంపతులు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని హనుమాన్ , ఓంకారేశ్వర, బిక్షేశ్వర, మహాలక్ష్మి, గౌతమేశ్వర స్వామి ఆలయాల్లో ప్రముఖ భారత మాజీ క్రికెటర్ తెలుగు వాడైన వెంకటపతి రాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వెంకటపతి రాజు మాట్లాడుతూ...మంథని కి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, ఇక్కడ దేవాలయాలను దర్శించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దేవుని నమ్ముకోవాలని పూజలు చేసుకోవాలని మనకి ఏది ఇష్టం ఉందో అది చేయాలన్నారు. తరాలు మారుతున్నాయని ఒకప్పటి ఉమ్మడి కుటుంబాలు ఎంతో బాగుండేవని కాలానికి అనుగుణంగా మనం కూడా కొంత మారాల్సి ఉంటుంది అన్నారు. లైఫ్ ఎంజాయ్ చేయాలన్నారు. ఒకప్పుడు టి20 మ్యాచ్ లు ఉండేవి కాదని టెస్ట్ మ్యాచ్ లు ,వన్డే లు మాత్రమే ఉండేవని, అప్పుడు మ్యాచ్లు తక్కువ ఉందని అందరూ మ్యాచ్ ల కోసం వేచి చూసే వారిని , చాలా దూరం నుంచి వచ్చి మ్యాచ్ ఎంజాయ్ చేసి రికార్డ్స్ ను పెట్టుకునే వారన్నారు.ప్రస్తుతం యంగ్ జనరేషన్ లో సోషల్ మీడియా లో అన్నీ దొరుకుతున్నాయి. టి20 మ్యాచ్ లు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. ఎప్పటికైనా టెస్ట్ క్రికెట్ టెస్ట్ క్రికెటే అని పేర్కొన్నారు. ఒకప్పుడు జాబ్ గురించి క్రికెట్ ఆడే వాళ్ళమని ప్రస్తుతం క్రికెట్ ఒక జాబ్ గా అయిందన్నారు. క్రికెట్ పెరగాలంటే చిన్న దేశాలు ఇంకా బాగా ఆడాలన్నారు. అనంతరం మంథని కి చెందిన అన్నదమ్ములైన ప్రముఖ స్పోర్ట్స్ కామెంటేటర్స్ మహావాది సుదీర్, మహావాది విజయ్ ల తల్లి గారు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని వెంకటపతి రాజు దంపతులు పరామర్శించారు.

# ఉదయమే మందు తాగుతున్నారా?

నల్గొండ: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సోమవారం నాడు మునుగోడు పట్టణంలో వైన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. నకిలీ మందు అమ్ముతున్నారా అని అడుగుతూ మద్యం బాటిల్స్ పరిశీలించారు. పక్కనే ఉన్న పర్మిట్ రూములను పరిశీలించారు. పర్మిట్ రూముల్లో ఉదయాన్నే మద్యం తాగుతున్న మద్యం బాబులకు క్లాస్ ఇచ్చారు. మీరు ఉదయాన్నే ఇలా తాగుడుకు బానిసైతే కుటుంబ పరిస్థితి ఏంటి అని సీరియస్ అయి మద్యం బాబులను పర్మిట్ రూము నుండి బయటికి పంపారు. ఉదయం పూట పర్మిట్ రూముల్లోకి అనుమతి ఇవ్వొద్దంటూ వైన్ షాపుల యజమానులకు హుకుం జారీ చేసారు. అధిక తాగుడును నిర్మూలించడానికి ఎమ్మెల్యే మద్యం షాపుల పరిశీలన జరిగింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**